మనసులోమాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు

గురువారం 21 మే 2026 పేజీలు : 16

రమణక్కపేటలో ఆగని అక్రమ బొండు ఇసుక తవ్వకాలు

- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం
- డిప్యూటీ సీఎం ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారా?

పిఠాపురం/ యు.కొత్తపల్లి, (మనసులో మాట) మే 20: మండల పరిధిలోని రమణక్కపేట గ్రామంలో అక్రమ బొండు ఇసుక మాఫియా అడ్డుఅదుపు లేకుండా రెచ్చిపోతోంది. ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రి, పగలు అనే తేడా లేకుండా యథేచ్ఛగా జెసిబిలతో ఇసుకను తవ్వేస్తున్నారు. ఇక్కడి నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను మూడు నుండి నాలుగు వేల రూపాయల పైనే విక్రయిస్తూ అక్రమార్కులు భారీగా సొమ్ము చేసుకుంటున్నట్లు స్థానిక ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. స్థానిక పర్యావరణానికి, భూగర్భ జలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నా, రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సామాజిక మాధ్యమాలలో ఈ అక్రమ బొండు ఇసుక మైనింగ్ వ్యవహారం దృశ్యాలతో సహా బయటపడుతున్నప్పటికీ, ప్రభుత్వ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో అక్రమాలకు తావులేదని, చెరువుల తవ్వకాలతో సహా ఎలాంటి అక్రమ మైనింగ్ జరగకుండా కఠినంగా నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ యు.కొత్తపల్లి మండల అధికారులు మాత్రం ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నట్లుగా ప్రవర్తించడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఒకే మండలంలో పలుమార్లు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

పుష్కర ఘాట్ల వద్ద సౌకర్యాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

- 2027 గోదావరి పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ దిశానిర్దేశం
- ఎస్పీతో కలిసి జిల్లా కలెక్టర్ విస్తృత స్థాయిలో క్షేత్ర స్థాయిలో పరిశీలన
- ముగ్గళ్ళ, మునికూడలి ఘాట్లను పరిశీలించిన కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్

రాజమహేంద్రవరం బ్యూరో (మనసులో మాట), మే 20: గోదావరి పుష్కరాల (2027) సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని గోకవరం, కోరుకొండ, సీతానగరం మండలాల్లో పర్యటించారు. - మిగతా వార్త 2లో

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి..

డ్రైవింగ్ చేసే సయంలో ఫోన్ వాడవద్దు

- హెల్మెట్, సీటుబెల్ట్ ధారణ, రహదారి భద్రత నియమాలపై అవగాహన కలిగించాలి

- మిగతా వార్త 2లో

తెరుచుకోని మందుల షాపులు

దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్ లో భాగంగా ఆన్‌లైన్ మందుల విక్రయాలకు నిరసనగా ఫార్మసిస్టుల ఆందోళన

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: ఆన్‌లైన్ మందుల విక్రయాలకు నిరసనగా బుధవారం తూర్పు గోదావరి జిల్లాలో ఫార్మాసిస్టుల చేపట్టిన ఆందోళన విజయవంతమైంది. దేశ వ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కు ఆల్ ఇండియన్ అసోసియేషన్ (ఏఐఓసీడీ), స్టేట్ అసోసియేషన్ (ఏపీసీడీఏ) సూచన మేరకు తూర్పు గోదావరి జిల్లా డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా మందుల షాపుల మూతపడ్డాయి. జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో బుధవారం ఉదయం 9.30 గంటలకు ఆనం కళా కేంద్రం వద్ద నుంచి ప్రదర్శనగా బయల్దేరి దేవీ చౌక్ వరకూ శాంతియుతంగా నిరసన తెలియపరిచారు. మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు, ఇంటికే మందుల డెలివరీ సేవలను వ్యతిరేకిస్తూ తాము ఈ బంద్ చేపట్టినట్టు తెలిపారు. ఫార్మసీ వ్యాపారుల - మిగతా వార్త 2లో

జల్ జీవన్ మిషన్ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

మిగతా 2

జల్ జీవన్ మిషన్ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి - ఆర్‌డబ్ల్యూఎస్ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే తో వీడియో కాన్ఫరెన్స్

- ఇంటింటికీ సురక్షిత తాగునీటి సరఫరా వ్యవస్థల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: ఆర్‌డబ్ల్యూఎస్ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే బుధవారం సాయంత్రం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బీవీ గిరి తదితర అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జల్ జీవన్ మిషన్ (జేజేఎం) 2019-24 మొదటి దశ, 2024-28 రెండో దశ పొడిగింపు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే సూచించారు. 2028 డిసెంబరు నాటికి అన్ని పనులను పూర్తి చేసి గ్రామాలను "ఘర్ జల్" కింద ప్రకటించే దిశగా చర్యలు చేపట్టాలని, త్వరలోనే ఈ కార్యక్రమం లాంఛ్ చేయనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించి ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అమలు చేసే క్రమంలో ప్రిలిమినరీ మీటింగ్ నిర్వహించినట్లు ముఖ్య కార్యదర్శి తెలిపారు. అమరావతి నుంచి నిర్వహించిన ఈ సమీక్షలో కార్యక్రమ అమలు విధానాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. నీటి సరఫరా వ్యవస్థలకు సంబంధించిన బోర్లు, పంపులు, పైప్ లైన్లు తదితర ఆస్తుల నాణ్యత, పరిమాణం, నిర్వహణ అంశాలను సమర్థవంతంగా పర్యవేక్షించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందుకు సంబంధించి త్వరలో విధి విధానాలు ఖరారు చేయనున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలో క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు సంబంధించిన నివేదికలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్య కార్యదర్శి ఆదేశించినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సూచనలు, సలహాలు ఎంతో అవసరమన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఇంటింటికీ సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసే వ్యవస్థలకు సంబంధించిన ఉపకరణాల పరిరక్షణ, నిర్వహణ విషయంలో గ్రామ పంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థలు నిరంతరాయంగా పనిచేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

పుష్కర ఘాట్ల వద్ద సౌకర్యాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

- మొదటి పేజీ తరువాయి ముగ్గళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పుష్కర్ ఘాట్, మునికూడలి పుష్కర్ ఘాట్‌లను జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్‌తో కలసి ఆమె పరిశీలించారు. దేవాన్స్ ఘాట్ వద్ద పరిశీలన చేసిన అధికారులు..ఘాట్ల వద్ద పుణ్య స్నానాలు చేసే భక్తుల వివరాలు, గత పుష్కరాల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, ప్రజా రవాణా, వ్యక్తిగత వాహనాల రాకపోకలు, భక్తుల రద్దీ నియంత్రణపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 2015 గోదావరి పుష్కరాల సమయంలో తొలి ఐదు రోజుల పాటు భక్తులు సాఫీగా పుణ్య స్నానాలు చేసినప్పటికీ, అనంతర రోజుల్లో నీటి ప్రవాహం పెరగడంతో కొన్ని సవాళ్లు ఎదురైన విషయాన్ని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 2027 పుష్కరాల నాటికి ఘాట్ల బలోపేతం, భద్రతా చర్యలు, పార్కింగ్, తాగునీరు, పారిశుధ్యం, రవాణా వంటి అంశాలపై ముందుగానే చర్యలు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని గోకవరం, కోరుకొండ, సీతానగరం మండలాల్లోని పలు పుష్కర్ ఘాట్లను, రూట్ మ్యాప్ ను కూడా కలెక్టర్ కీర్తి చేకూరి పరిశీలించారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, అత్యవసర సేవల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. గత పుష్కరాల అనుభవాలను ఆధారంగా తీసుకుని పోలీసు శాఖ తరపున సమన్వయంతో చర్యలు చేపడతామన్నారు. ఈ పర్యటనలో రెవెన్యూ పోలీసు గ్రామ పంచాయతీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తెరుచుకోని మందుల షాపులు

- మొదటి పేజీ తరువాయి అభిప్రాయం ప్రకారం.. ఆన్‌లైన్ లో నియంత్రణ లేకుండా మందులు అమ్మడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అవసరమైన మందులు కూడా సులభంగా అందుబాటులోకి రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ బంద్ నేపథ్యంలో నగరంలో అన్ని మెడికల్ షాపులు మూతబడ్డాయని, అత్యవసర సేవల కోసం కొన్ని దుకాణాలు తెరచి ఉంచినట్టు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి పిండి గణపతి, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి బొప్పన కృష్ణ చైతన్య, కోశాధికారి కొండేటి శ్రీనివాసరావు, 'ది రాజమండ్రి కెమిస్ట్స్- డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ బాల, కార్యదర్శి సీహెచ్ ఫణీంద్ర, కోశాధికారి లీలాధర్, ఫార్మాసిస్టులు, మెడికల్ షాపు యజమానులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు చల్లా వెంకటరావు మృతి



మండపేట (మనసులో మాట), మే 20: మండల కేంద్రం కపిలేశ్వర పురం గ్రామానికి చెందిన శతాధిక బ్రాహ్మణుడు చల్లా వెంకట్రావు శివైక్యం చెందారు. ఈయన బ్రాహ్మణుల్లో జమీందారీ వంశానికి చెందిన వాడైనప్పటికీ దాన ధర్మాలు చేసుకుంటూ.. ఆస్తి అంతా ఖర్చు పెట్టేశారు. అయితే ఆలమూరు, కొత్తపేట, కపిలేశ్వరరం, మండపేట ప్రాంతాల్లో ఆ రోజుల్లో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (పీఎంపీ) గా ఉచిత సేవలు అందించి ఎందరినో బ్రతికించారు. ఈయన హస్తవాసి గొప్పదని పరిసర ప్రాంతాల్లో మంచి పేరు గడించారు. ఈయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. డబ్బు సంపాదించినా ఆ రోజుల్లో పేదవారందరికీ పంచి పెట్టేసేవారని వెంకట్రావు దాన గుణాన్ని తలచుకుంటూ నివాళులర్పించారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి..

డ్రైవింగ్ చేసే సయంలో ఫోన్ వాడవద్దు. - హెల్మెట్, సీటుబెల్ట్ ధారణ, రహదారి భద్రత నియమాలపై అవగాహన కలిగించాలి.

ఏలూరు, మే, 20(మనసులో మాట) రహదారి భద్రత మనందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు.స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.సమావేశంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. మానవ తప్పిదాల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో గత ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ మాసం వరకు 240 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 113 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ ఏడాది జనవరి నుండి ఏప్రిల్ మాసం వరకు 194 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 154 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఎప్పటికప్పుడూ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు మూలంగా సత్ఫలితాలు వస్తున్నప్పటికీ వాహనాలు మితిమీరిన వేగంగా నడపడం కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వాటిని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అతివేగంతో వెళ్లే వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రహదారి ప్రమాదాలు నియంత్రణకు రహదారి భద్రత నియమాలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించాలని, పాఠశాల, కళాశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో భారీ వాహనాలు భద్రత ప్రమాణాలు కలిగి ఉన్నాయా, లేదా అని పరిశీలించాలన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని, ప్రమాదాలు నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. హెల్మెట్స్, సీట్ బెల్ట్ లు అసౌకర్యంగా భావించకుండా వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ ధరించేలా అవగాహన కలిగించాలన్నారు.జాతీయ రహదారిపై ఎటువంటి అక్రమాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.రహదారి భద్రతా సమావేశాలు ప్రతీ నెల నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారి వెంట గ్రామ సరిహద్దు ప్రాంతాలలో వీధి దీపాలు ఉండేలా చూడాలన్నారు.ఏలూరు నగరం పాత బస్టాండ్, ఆశ్రమం ఆసుపత్రి వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసర మైన చర్యలను తక్షణమే చేపట్టాలన్నారు. ఇందుకు అవసరమైన డిజైన్ లను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని, ఇదే సమయంలో కొత్త ఆక్రమణలు జరుగకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారి, ఇతర ముఖ్య ప్రాంతాల్లో అనధికార హోర్డింగ్ లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా ఎన్ ఫోర్స్ లో భాగంగా పోలీస్ శాఖ ద్వారా గత జనవరి నుంచి మే 19వ తేదీ వరకు నిర్వహించిన నియంత్రణ చర్యల్లో భాగంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న 7551 మందిపై, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 1415 మందిపై, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగిస్తున్న 653 మందిపై, మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్న 291 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న 185 మందిపై, బహిరంగంగా మద్యం సేవిస్తున్న 3731 మందిపై, రాంగ్ పార్కింగ్ చేసిన 2219 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు మొదటి గంట(గోల్డెన్ అవర్)లో చికిత్స అందితే ప్రాణాపాయం తప్పించవచ్చని, జాతీయ రహదారికి చెందిన అంబులెన్స్ లు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

విద్య ఐటీ శాఖ మంత్రిలోకేష్ ను కలిసిన డాక్టర్ కృష్ణారావు

కోటనందూరు (మనసులో మాట) మే 20.. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ను కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ, ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన మంత్రి లోకేష్ కు డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుని నియోజకవర్గంలోని పార్టీ వ్యవహార కార్యక్రమాలు మంత్రికి తెలియజేశారు. మరో మంత్రి అనగాని సత్య ప్రసాద్ ని కూడా మర్యాదపూర్వకంగా డాక్టర్ కృష్ణారావు కలిశారు

తీవ్ర వడగాలులు..జాగ్రత్త!

- ఈ నెల 20 నుంచి 26 వరకు జిల్లాలో వడగాలుల ప్రభావం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: అత్యవసరం అయితేనే మధ్యాహ్న సమయంలో బయటకు రావాలని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు జిల్లాలో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు అత్యవసరం అయితేనే బయటకు రావాలని, తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలన్నారు.

వడదెబ్బ లక్షణాలు గుర్తించాలి..

తలనొప్పి, అధిక దాహం, అలసట, వాంతులు, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తులను చల్లటి ప్రదేశంలో ఉంచి, నీరు లేదా ద్రవ పదార్థాలు అందించాలని తెలిపారు.

కూలీలు, రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి..

బహిరంగ ప్రదేశాల్లో పని చేసే కూలీలు, రైతులు, నిర్మాణ కార్మికులు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు నిర్వహించుకోవాలని సూచించారు. తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం, తరచుగా నీరు తాగడం, నేరుగా ఎండలో ఎక్కువ సేపు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

వడగాలుల ప్రభావం దృష్ట్యా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయిలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

పూజలు చేసే మహా వృక్ష కొమ్మల తొలగింపులో వివాదం

నూజివీడు (మనసులో మాట) మే 20: నూజివీడు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కోవెల సమీపంలో ఉన్న శ్రీ గంగానమ్మ ఆలయం వద్ద విద్యుత్ అధికారుల పర్యవేక్షణలో చెట్టు కొమ్మలు తొలగించడం బుధవారం వివాదానికి దారితీసింది. శ్రీగంగానమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బసవ మధు మాట్లాడుతూ 200 ఏళ్లకు పైగా గ్రామ దేవతగా పూజింపబడుతున్న మహా వృక్షాన్ని ఎవరి అనుమతితో తొలగించారని ప్రశ్నించారు. లైన్మెన్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం వలన ఉన్నతాధికారుల ఆదేశంతో చెట్టుకు సంబంధించిన కొమ్మలు మాత్రమే తొలగించామని స్పష్టం చేశారు. గతంలో ఇక్కడ విగ్రహాలను కొందరు వ్యక్తులు తొలగించడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడం, చివరికి హైకోర్టు వరకు సమస్యను తీసుకువెళ్లడం జరిగింది. ప్రస్తుతం కొనసాగుతున్న చెట్టు కొమ్మల తొలగింపు వివాదం ఎటువైపు దారితీస్తుందో కాలమే నిర్ణయించాలి.

రయ్యి రయ్యి మని..సైకిల్ పై

- నగరంలో పర్యటించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు - ఇంధన పొదుపుతో పాటు ఆరోగ్య పరిరక్షణ అవసరం

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య చైతన్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో బుధవారం ఉదయం నగరంలో సైకిల్ పై పర్యటించారు. నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో ప్రజలను పలకరిస్తూ సైకిల్ పై ప్రయాణించిన ఎమ్మెల్యేకు స్థానికులు, యువత ఉత్సాహంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం, ఇంధన వ్యయం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని యువతతో పాటు ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. రోజు వారీ జీవితంలో కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. సైకిల్ పర్యటనలో భాగంగా నగరంలోని ఎస్కేవీటీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును ఎమ్మెల్యే వాసు సందర్శించారు. అక్కడ వివిధ క్రీడల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించి వారి ప్రతిభను అభినందించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమ శిక్షణ, ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే యువత మొబైల్ ఫోన్లు, గాడ్జెట్లకు పరిమితం కాకుండా క్రీడలు, శారీరక వ్యాయామం వైపు దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో నగరంలో క్రీడా అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. టీడీపీ నాయకులు కాశీ నవీన్ కుమార్, బుడ్డిగ రవి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో కలిసి సైకిల్ తొక్కారు.

నేటి నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

నూజివీడు (మనసులో మాట) మే 20: నూజివీడు శ్రీ మదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపటినుండి వచ్చే నెల నాలుగవ తేదీ వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ ఫస్ట్ ఇయర్ 810 మంది, సెకండ్ ఇయర్ 537 మంది మొత్తం 1347 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నట్లు చెప్పారు. సీసీ కెమెరా, పోలీస్ నిఘాలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. నూజివీడు పట్టణంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిద్ధార్థ కళాశాలలో 1354 మంది, శారద కళాశాలలో 1579 మంది పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్ట్

ఇంటర్ పరీక్షలు ఉంటాయన్నారు. ఉదయం పరీక్షకు 8:30 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. మధ్యాహ్నం ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్ష 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు కొనసాగుతుందన్నారు. సెకండ్ ఇంటర్ పరీక్షకు విద్యార్థులను మధ్యాహ్నము రెండు గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. వేసవి నేపథ్యంలో విద్యార్థులకు చల్లని మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఎమర్జెన్సీ మెడికల్ కిట్, మెడికల్ సిబ్బందితో సంసిద్ధంగా ఉంటాయన్నారు. పరీక్ష కేంద్రం లోపల విద్యుత్ సౌకర్యం ఉంటుందని, ఫ్యాన్లు, లైట్లు అంటే సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాలు పర్యవేక్షణలో కొనసాగుతాయని, సీసీ కెమెరాల లింకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఉన్నతాధికారులకు అనుసంధానం చేయబడి ఉంటుందన్నారు. విద్యార్థులు పక్కదారి పట్టకుండా చదువుకున్న సబ్జెక్టు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి వెళ్లాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చెలరేకకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలవుతుందని, పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు.

చిక్కాలలో 5వ దశ రీ-సర్వే పనుల పరిశీలన

-తుపాకులగూడెంలో పరిశ్రమల భూ బ్యాంకుల తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్

తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: చాగల్లు మండలం చిక్కాల గ్రామంలో 5వ దశ రీ-సర్వే పనులను బుధవారం జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయి సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచనలు చేశారు. అనంతరం చాగల్లు మండలం చిక్కాల గ్రామంలో నాన్ సిగ్నల్ విలేజ్ రీ-సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పనులను అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ బీ లక్ష్మీనారాయణతో కలసి

పరిశీలించారు. గ్రామస్థుల భూహక్కులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. తదుపరి కొవ్వూరు ఆర్డీవో కే ఆనందరావుతో కలసి తాళ్లపూడి మండలం తుపాకులగూడెం గ్రామంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రభుత్వ భూ బ్యాంకులను పరిశీలించారు. ప్రభుత్వ భూముల వివరాలను సమగ్రంగా నమోదు చేసి భవిష్యత్తు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో కొవ్వూరు కే ఆనందరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ బీ లక్ష్మీనారాయణ, సంబంధిత మండల తహసీల్దార్లు, సర్వే సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో

లారీ బీభత్సం

- మోటార్ సైక్లిస్ట్ మృతి

తాడేపల్లిగూడెం (మనసులో మాట), మే 20 : తాడేపల్లిగూడెం పట్టణం పోలీస్ ఐలాండ్ సెంటర్లో బుధవారం లారీ భీభత్సం సృష్టించిన సంఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో లారీ (ఏపీ 27 టీఎక్స్ 9990) డ్రైవర్, ఆగి ఉన్న మోటార్ సైక్లిస్ట్ ను వెనుక నుంచి ఢీకొంది. దీంతో మోటార్ సైక్లిస్ట్ పేరిచర్ల వీఎంకే.రాజు దుర్మరణం చెందాడు. లారీ ఢీకొనడంతో మృతదేహం ఛిద్రమైంది. ఈ ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే పట్టణ ఎస్సై బాదం శ్రీనివాస్, మరో ఎస్సై వెంకటరమణ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు నిడదవోలు మండలం పెండ్యాల గ్రామానికి చెందిన మాజీ సైనికుడిగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాశీ విశ్వేశ్వర స్వామికి నాగాభరణం బహూకరణ

-సత్తి సత్యనారాయణ కుటుంబ సభ్యులచే వితరణ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: గోదావరి పుష్కర ఘాట్ లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సత్తి వెంకట సాయి సందీప్ తన తండ్రి సత్తి వీర వెంకట సత్యనారాయణ మూర్తి (సత్తిబాబు) జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులందరితో కలిసి 60 గ్రాముల వెండితో తయారు చేయించిన నాగేంద్రుడి కవచాభరణాన్ని బహూకరించారు. నాగేంద్రుడికి వెండి కవచాన్ని అలంకరించిన అనంతరం ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆ కాశీ విశ్వేశ్వర స్వామి, నాగేంద్రుడి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని కోరి ప్రార్థించారు. కార్యక్రమంలో యర్రంశెట్టి రామారావు (జ్యూడీషియల్ డిపార్ట్‌మెంట్), లక్ష్మి, సత్తి మంగతాయారు, సత్తి వెంకట సాయి సందీప్, నిరీష, సత్తి హర్షిత్, శివ వెంకట సుహాస్, స్నేహితుడు పెనుమత్స రామరాజు, ఆలయ ప్రధాన అర్చకుడు అంజి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సత్తి నిరీషా చేతుల మీదుగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

ఉచిత బియ్యం ఇతర నిత్యావసరాల పంపిణీలో

అక్రమాలను అరికట్టాలి

- జెసి వైఖోమ్ నిధియాదేవి

అమలాపురం(మనసులోమాట) మే 20: ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉచిత బియ్యం ఇతర నిత్యావసరాల పంపిణీలో అక్రమాలకు తావులేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జెసి వైఖోమ్ నిధియాదేవి జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు వినియోగదారుల వ్యవహారాలు ఆహార పౌరసరఫరాలు శాఖ ఆధ్వర్యంలో జిల్లా విని యోగదారుల రక్షణ జిల్లా పౌర సరఫరాల విజిలెన్స్ కమిటీ సమావేశంలో జెసి అధ్యక్ష తన నిర్వహించారు. జిల్లాలో పౌర సరఫరాల వ్యవస్థ తీరుతెన్నులు, రేషన్ పంపిణీ, నిత్యావసర వస్తువుల ధరల నియం త్రణ, వినియోగ దారుల హక్కుల రక్షణపై కమిటీ సభ్యులతో సుదీ ర్ఘంగా సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ పంపిణీలో పారద ర్శకత పెంచాలని ఉచిత బియ్యం ఇతర నిత్యావస రాల పంపిణీలో అక్రమాలను అరికడుతూ వినియోగ దారుల హక్కులు పరిరక్షించాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో వినియోగదారులకు వారి హక్కులపైన,ప్రమాదాలు నివారణ చర్యలపై అవగా హన కల్పన కై సదస్సులు ఏర్పాటు చేయాలని ఎల్పి జి, ఆయిల్ కంపెనీల డీలర్లను ఆదేశించారు.

ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించే వారిపై, బ్లాక్ మార్కెట్ తరలించే వారిపై కఠిన చర్యలుతీసుకోవాలన్నారువినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తూ ప్రభుత్వ పనితీరు పట్ల విశ్వసనీయతను పెంపొం దించాలన్నారు. మెరుగైన విధానాలు వినియోగదా రులకు మెరుగైన సేవలు అందించేలా జిల్లా పౌరసరఫ రాల వినియోగ దారుల విజిలెన్స్ కమిటీ సభ్యులు పాటుపడాలని ఆమె పిలు పు నిచ్చారు. జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందిస్తున్న రేష న్ సరుకులు సక్రమంగా అందేలా చూడాలని అధికా రులను ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలకు తావులేకుం డా పారదర్శకంగా వ్యవహ రించాలని స్పష్టం చేశారు.

ప్రతి నెల నిర్దేశిత సమయా నికి రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు సరుకులు అందేలా చర్యలు తీసుకో వాలన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పడితే సహించేది లేదని. అక్రమ రవాణా బ్లాక్ మార్కెటింగ్ పై విజిలెన్స్ అధికారులు నిరంతరం నిఘా ఉంచాలన్నారు. అక్రమాలకు పాల్ప డే వారిపై కఠిన చట్టపరమై న చర్యలు తీసుకోవాల న్నారు. డీలర్లు లబ్ధిదారు లకు నాణ్యమైన బియ్యం నిత్యావసర వస్తువులను మాత్రమే పంపిణీ చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టా లన్నారు. రేషన్ పంపిణీపై ప్రజల నుండి వచ్చే ఫిర్యా దులను తక్షణమే పరిష్క రించడా నికి ప్రత్యేక టోల్–ఫ్రీ నెంబర్ కంట్రోల్ రూమ్ సేవలను సమర్థ వంతంగా నిర్వహించాల న్నారు. తూనికలు కొలతలు ఆహార పదార్థాలు కల్తీపై ప్రత్యేక దృష్టి పెట్టడానికి ప్రత్యేక బృందాలను నియ మించడం జరిగిందన్నారు. నాణ్య మైన నూనెలు వాడేలా చూడాలని పాల ఉత్పత్తు లలో కల్తీ ఆస్కారం లేకుం డా నిఘా ఉంచాలన్నారు. ఆర్ఓ ప్లాంట్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. దయాగ్నోసిస్ సెంటర్లు ప్రైవేట్ ఆసుప త్రులలో శస్త్ర చికిత్సలు, పరీక్షలకు సంబంధించిన ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. ఎల్పిజి సరఫరా లో అధిక ధరలకు ఆస్కా రం లేదన్నారు. పెట్రోల్ బంకులలో టాయిలెట్లు, త్రాగునీరు, వాహనాలకు గాలి నింపే వసతులను ఉచితంగా నిర్వహించాల న్నారు. అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పైప్లైన్ గ్యాస్ ఏర్పాటుకు త్వరలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని డీఎస్ఓ ఏ. ఉదయభాస్కర్ తెలిపారు. వినియోగదారులకు మెరు గైన సేవలు అందించడమే లక్ష్యంగా కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కె. సూర్యనారాయణ రావు, ఫుడ్ సేఫ్టీ అధికారి వై .రామయ్య, డ్రగ్స్ నియంత్రణ అధికారి శ్రీనివాస రావు, తూనికలు కొలతలు కంట్రోలర్ విశ్వేశ్వరరావు, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ పి .శ్రీనివాస్ , అరిగెల బలరామ్మూర్తి బోనం సత్య వరప్రసాద్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫో ర్స్‌మెంట్ సభ్యులు ఇతర సంబంధిత శాఖల అధి కారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 కర్టెన్ రైజర్...

కాకినాడ (మనసులో మాట) మే 20.. అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐ డీ వై) 2026 సందర్భంగా కర్టెన్ రైజర్ కార్యక్రమం బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఆయుష్ అధికారి (ఇన్‌చార్జ్), కాకినాడ డా. మొహమ్మద్ షహ్జాద్ అలీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు మే 20 నుండి జూన్ 21, 2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగ మాసం నిర్వహించ బడుతున్నదని తెలిపారు. ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించి ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రోత్సహించడం దీని ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా క్రింది కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో ప్రతిరోజూ ఒక గంట యోగా వై–బ్రేక్ యోగా కార్యక్రమాలు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు మండల కార్యాలయాల లో యోగా సెషన్లు. మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలలో యోగా పోటీలు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఎన్‌వైకే వాలంటీర్లు, పీఈటీలు యోగా సంస్థల భాగస్వామ్యం ఆర్టీసీ బస్సులు సమాచార, ప్రజాసంబంధాల శాఖ ద్వారా విస్తృత ప్రచారం.జూన్ 21న ఆయుష్ బుక్‌లెట్ 2026 ఆవిష్కరణ. 150 ఆయుష్ డిస్పెన్సరీల ప్రారంభోత్సవాలు కొత్త సమగ్ర ఆయుష్ ఆసుపత్రులు, ఆయుష్ కళాశాలల శంకు స్థాపనలు.

అదే విధంగా, రాష్ట్ర స్థాయి ప్రధాన యోగా కార్యక్రమం జూన్ 21, 2026న అమరావతి లోని ఏ పి సి ఆర్ డి ఏ కార్యాలయం లో సుమారు 10 వేల మంది పాల్గొనేలా నిర్వహించబడ నున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఆరోగ్య మందిరాల వైద్య అధికారులు యోగా ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. నిరాజ, డా. మాధవి, డా. ప్రసూన, డా. ప్రియాంక, డా. విజయ లక్ష్మి, డా. జె. మాధురి డా. అరుణ జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. మొహమ్మద్ షహ్జాద్ అలీ అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యా సంస్థలు, యోగా సంస్థలు ప్రజలు యోగ మాసం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

ఖాకిల పై రెచ్చిపోయిన యువకుడు

ఏలూరు, మే 20 (మనసులో మాట).. ఏలూరు నడిరోడ్డుపై ఖాకిల పైన రెచ్చిపోయిన వాహనదారుడు . విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఒక వాహనదారుడు తీవ్రస్థాయిలో రెచ్చిపోయాడు. "నా బండి ఆపడానికి నువ్వెవరు? నీకు డాక్యుమెంట్లు చూపించాలా?" అంటూ ఖాకీలపైనే గట్టిగా కేకలు వేస్తూ రుబాబు చేశాడు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ, వాహనదారుల ప్రాణాలు రక్షించేందుకు పోలీసులు కష్టపడుతుంటే.. కనీస బాధ్యత లేకుండా సదరు వాహనదారుడు ప్రవర్తించిన తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

వ్యక్తిగత కారణాలతో సెలవులో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా కాకినాడ కి కూడా...

కాకినాడ (మనసులో మాట) మే 20.. వ్యక్తిగత కారణాలవల్ల కాకినాడ జిల్లా ఎస్పీ సెలవు పై ఉన్నందున డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాకు కాకినాడ జిల్లా ఎస్పీ గా అదనపు బాధ్యతలు ఇచ్చి నట్లు పోలీస్ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు తెలిసింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకి కాకినాడ జిల్లాతో కలిపి రెండు జిల్లాల శాంతిభద్రతల పర్యవేక్షణను చేపట్టనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మే నెలాఖరు వరకు ఈ అదనపు బాధ్యతలు నిర్వహించనున్నట్లు పోలీస్ వర్గాల సమాచారం.

ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2027 ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం...

కాకినాడ (మనసులో మాట) మే 20.. భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందించే ప్రతిష్టాత్మక మైన ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ (పీఎం ఆర్ బిపి)-2027 కొరకు అర్హులైన బాలల నుండి ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కాకినాడ జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి సి.హెచ్. లక్ష్మి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.ధైర్యసాహసాలు, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, కళలు, సంస్కృతి, అలాగే విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక రంగాలలో విశిష్టమైన ప్రతిభ, అసాధారణ నైపుణ్యాలు కనబరిచిన బాలలను ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పురస్కారానికి దరఖాస్తు చేసుకునే బాలలు జులై 31 వ తేది నాటికి 5 సంవత్సరాలు పూర్తి చేసుకొని, 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన భారతీయ పౌరులై ఉండాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన బాలలు స్వయంగా గానీ, లేదా ఇతరుల సిఫార్సుల ద్వారా గానీ దరఖాస్తు చేసు కోవచ్చని తెలిపారు. దరఖాస్తులను కేవలం ఆన్లైన్ విధానంలో మాత్రమే స్వీకరిస్తారని, ఆసక్తి గల వారు ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ https://award.gov. ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించడానికి జూలై 31వ తేదీ చివరి తేదీ అని పేర్కొంటున్నారు. కాకినాడ జిల్లాలోని అర్హత కలిగిన బాలలందరూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారత అధికారి సి. హెచ్. లక్ష్మి కోరారు

లాభాలు కాదు... ప్రజారోగ్యం ముఖ్యం

తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 20: వ్యాపార లాభాలు కాదని, ప్రజల ఆరోగ్యం ముఖ్యమని కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ తాడేపల్లిగూడెం శాఖ అధ్యక్షుడు పాండురంగారావు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం తాడేపల్లిగూడెంలో మందుల షాపుల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అవుట్ గేటు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పాండురంగారావు మాట్లాడుతూ కోవిడ్ లో ప్రవేశపెట్టిన మందులు డోర్ డెలివరీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్లో నకిలీ మందులు ఇచ్చే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయాలను గుర్తించాలన్నారు. స్థానికంగా మెడికల్ షాపులు నిర్వహించే వారికి కంపెనీల నుంచి తగిన గుర్తింపుతో మందులు సరఫరా జరుగుతుందన్నారు. మెడికల్ షాపుల్లో మందులు కొనడం వలన చట్టబద్ధత ఉంటుందని తెలిపారు. తద్వారా తమ మనుగడను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ కార్యదర్శి గణపతి మాట్లాడుతూ ఆన్ లైన్ వ్యాపారం వల్ల యువత పెడ దోవ పట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రజారోగ్యం కోరుతూ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు. కోశాధికారి హరి గణేష్ మాట్లాడుతూ ఆన్ లైన్ వ్యాపారం, నకిలీ మందులు, భారీ డిస్కౌంట్ లను నిరసిస్తూ దేశవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవకతవకలు లేకపోతే భారీ డిస్కౌంట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పట్టణంలోని మందుల షాపు యజమానులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉపాధి కూలీ మృతి

అమలాపురం(మనసులో మాట) మే20 : అధికారుల నిర్లక్ష్యం వల్ల చనిపోయిన ఉపాధి కూలీ కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలంటూ
బీఎస్పీ నేత పొల మూరి మోహన్ బాబు డిమాండ్ చేసారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో
ఉప్పలగుప్తం మండలంలోని సరిపల్లి గ్రామానికి చెందిన మట్టపర్తి అనంతలక్ష్మి (57) ఉపాధి పనికి వెళుతూ మంగళవారం పడిపోయింది. దీంతో ఆమెను అమలాపురం లో ఒక ప్రయివేటు ఆసుపత్రిలో జాయిన్ చేసారు.అనంతలక్ష్మి చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లిన సంగతి వెలుగులోకి వచ్చింది. బుధవారం ఉదయం ఆమె మృతి చెందిందని ప్రైవేట్

ఆస్పత్రిలో వైద్యులు ధ్రువీకరించారు.

సరైన సమయంలో ఆమెకు వైద్యం అందించలేదని దీనికి కారణం మండల ఎంపిడీవో,ఉపాధి హామి ఏపిఎంలే కారణమని ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని బీఎస్పీ నేత పొలమూరి మోహన్ బాబు అధికారులకు విన్నవించారు.

కనీసం జిల్లా అధికారులు ఈ ఘటనపై తక్షణం విచారణ జరిపి అనంతలక్ష్మి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. పేదల ప్రాణాలు గాలికి వదిలేసి పని ప్రదేశంలోకల్పించవలసిన కనీస సౌకర్యాలు కల్పించడం లేదని.. తక్షణమే ప్రభుత్వ అధికారులు మట్టపర్తి అనంత లక్ష్మి కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ సిబ్బందికే అప్పగించాలి

తాడేపల్లిగూడెం (మనసులో మాట), మే 20 : ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణలో పినాకిల్ సంస్థకు కాకుండా సిబ్బంది ద్వారానే చేపట్టాలని ఏపీ పిటిడి నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. సూర్యచంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తాడేపల్లిగూడెం ఆర్టీసీ గ్యారేజ్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్రరావు మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఆర్టీసీ సిబ్బంది కృషితో ఈ పథకం విజయవంతంగా కొనసాగుతుందని సీఎం

చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారన్నారు. అదే సిబ్బందితో ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణను కొనసాగించాలన్నారు. ఎలక్ట్రికల్ బస్సుల కొనుగోలుతో పాటు సిబ్బందిని నియమించాలని కోరారు. ఆర్టీసీ సిబ్బందికి పరిమితి లేని వైద్యం అందుబాటులో తీసుకురావాలన్నారు. జీరో టిక్కెట్ విధానం రద్దు చేయాలన్నారు. ఎన్ క్యాష్ మెంట్, డీఏ నిధులు విడుదల చేయాలని పీఆర్సీ కమిషన్ వేసి, ఐఆర్ మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఓడి సౌకర్యంతో పాటు చైల్డ్ కేర్ సెలవులు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలపై రాష్ట్రపతి పిలుపుమేరకు భవిష్యత్ కార్యాచరణ చేపడతామన్నారు. ఆర్టీసీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సు

మండపేట (మనసులో మాట) మే 20 మహిళలు చిన్నారులపై జరుగుతున్న నేరాల నివారణపై బుధవారం కపిలేశ్వరపురంలో అవగాహన సమావేశం నిర్వహించారు. అంగర ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగర ఎంపిడిఓ, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల రక్షణ చట్టాలు, భద్రతా చర్యలు, బాలల సంరక్షణ చట్టాలు, సైబర్ నేరాల నుంచి తప్పించుకునే మార్గాలపై ప్రజలకు అవగాహన

కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112 లేదా 1098 టోల్ఫ్రీ నంబర్లకు డయల్ చేసి పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు. సమాజంలో మహిళలు, చిన్నారులకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.
మండపేట రూరల్ సీఐ పి. దొర రాజు పర్యవేక్షణలో ఎంపీడీఓ భానుజీరావు వివిధ శాఖల ఉద్యోగ సిబ్బందిఈ కార్యక్రమం పాల్గొన్నారు.

కాకినాడ కలెక్టరేట్ లో 24/7 పద్ధతిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ (మనసులో మాట) మే 20.. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించడం తో పాటు ప్రజా సమస్యలను సత్వరం పరిష్కారించేందుకు కాకినాడ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటరు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బుధవారం కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నిరాకరణ, ఆలస్యం, ప్రభుత్వ సేవల కోసం ఎవరైనా డబ్బులు అడిగిన సందర్భాలు, ప్రస్తుత ధాన్యం కొనుగోలు సీజన్‌కు సంబంధించిన సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు, భూ ఆక్రమణలు, అక్రమ నిర్మాణలు, ఇతర ఆకతాయిల బెదిరింపులు, అనధికార లే ఔట్లు వంటి సమస్యలను ఈ సెంటర్ ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ -9849903879 కు జిల్లా వాసులు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చనిఆయన అన్నారు. అలాగే వాట్సప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. కలెక్టరేట్ లో ఈ హెల్ప్‌లైన్ రోజూ 24

గంటలు, వారంలో 7 రోజులు నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

ఈ కాల్ సెంటర్ సిబ్బంది ప్రతి కాల్‌ను స్వీకరించి, సంబంధిత శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించి అప్రమత్తం చేయడం ద్వారా సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి వెంటనే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చే పడుతుందని తెలిపారు.

అదే విధంగా అవినీతికి సంబంధించిన ఫిర్యాదుల కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అవినీతి నిరోధక టోల్ ఫ్రీ నెంబర్ 14400 ను కూడా ప్రజలు వినియోగించు కోవచ్చని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ జిల్లా ప్రజల పక్షాన నిలిచి, ప్రజలకు మేలు చేసే ప్రతి అంశాన్ని అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను 9849903879 నెంబర్ కు ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా తెలియజేసి ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లా ప్రజలను కోరారు.

రోడ్ ప్రమాద మృతులకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి

- వైసీపీ నుంచి ఒక్కక్కరికి 30 వేల వంతున పరిహారం అందజేత

కాకినాడ (మనసులో మాట) మే 20

ఇటీవల కాకినాడ రూరల్ కొవ్వూరు బైపాస్ రోడ్లో జరిగిన లారీ ప్రమాద దుర్ఘటనలో మృతి చెందిన ఐదుగురు మహిళల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల పరిహారం ప్రభుత్వం అందజేయాలని కాకినాడ రూరల్ వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే వైసీపీ నాయకులు ఐదుగురు మహిళ బాధిత కుటుంబాలు దగ్గరకు వెళ్లి ఒక్కొక్కరికి 30 వేల రూపాయలు చొప్పున పరిహారాన్ని అందించి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వాసంశెట్టి సత్యవతి, మట్టపర్తి అరుణ కుమారి, కాదా చిట్టెమ్మ, చెల్లూరి అన్నవరం, పాలిక కృష్ణవేణి కుటుంబాల కు రూరల్ వైసీపీ నాయకులు బుధవారం ఈ పరిహారాన్ని అందించారు. కాకినాడ రూరల్ జడ్పిటిసి నురుకుర్తి రామకృష్ణ (కిట్టు), స్థానిక నాయకులు గుడాల నాని బాబు, కొప్పిశెట్టి గణేష్ ఈ ముగ్గురు కలిసి ఒక్కొక్కరు 10 వేలు రూపాయలు చొప్పున 30 వేల రూపాయలను మృతుల కుటుంబాలకు అందించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు, శెట్టిబలిజ సంఘ పెద్దలతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వెల్లడించారు. కుటుంబాలకు 25 లక్షల పరిహారం ప్రభుత్వం వెంటనే అందజేయాలని అలాగే వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఆలస్యం చేయకుండా అందించి వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ పడాలని సూచించారు. అనంతరం బాధిత కుటుంబాలకు వారు ధైర్యం చెప్పి భవిష్యత్తులో అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ వైసీపీ నాయకులు అనుసూరి ప్రభాకర రావు, బీఆర్ రాయ్, బొంతు లీలా కృష్ణ, పెంకే రాధా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

57 వ రోజు కొనసాగిన జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహారదీక్ష

కాకినాడ (మనసులో మాట) మే 20..

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం తో 57 వ రోజుకి చేరింది. తమకు క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద గత మార్చి 25 వ తేది న ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 57 వ రోజైన బుధవారం కూడా చేసారు.

సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ దీక్షలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ జిజిహెచ్ ఆర్ఎంసి లలో సెక్యూరిటీ సేవల కాంట్రాక్టు ప్రారంభమై ఏడాది కావస్తున్నా సెక్యూరిటీ గార్డ్స్ జీతం కేవలం 12,099 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 13,960 రూపాయలు చెల్లించాలన్నారు. గతం నుండి అమలవుతున్న 13 క్యాజువల్ లీవులు రద్దు చేసి జీతాల్లో కోత విధిస్తున్నారని తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో యూనియన్ ఏర్పాటు చేసుకున్న కొంతమంది ని విధులకు దూరం చేసారని తెలిపారు. ఈ నేపథ్యంలో మార్చి 25 న రిలే నిరాహారదీక్ష ప్రారంభించామన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవడం వల్ల జిజిహెచ్ అధికారులు స్పందించార కోరారు. తాజాగా బుధవారం ఉదయం కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ స్థానిక ఇంచార్జ్ కార్మికులతో చర్చలు ప్రారంభించారని తెలిపారు. సెక్యూరిటీ గార్డ్స్ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొన సాగిస్తామన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యమానికి అండగా నిలిచిన కార్మిక సంఘాలకు ఉద్యమ అభినందనలు తెలిపారు. 57 వ రోజు దీక్షల్లో సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె.భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు శ్రీనివాస్ బాలరాజు సోమరాజు భాస్కరరావు షఫీఖాన్, కామేష్, ధనలక్ష్మి, ఆదినారాయణ, సత్యవతి, రవి , రామకృష్ణ, ప్రేమ్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ గౌతమీ గ్రంథాలయాన్ని సందర్శించిన ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: స్థానిక శ్రీ గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయాన్ని బుధవారం ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు సందర్శించారు. ముందుగా గ్రంథాలయ ప్రాంగణంలో గల సరస్వతీ దేవి విగ్రహానికి నమస్కరించి వేసవి శిక్షణా శిబిరాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ శిబిరాలలో 90 మందికి పైగా విద్యార్థులు వస్తున్నట్లు, పిల్లలకు యోగా, డ్రాయింగ్, చెస్, స్పోకెన్ ఇంగ్లీష్, వేద గణితం మొదలైన వాటిలో ఇస్తున్న శిక్షణ తెలుసుకుని వాటి వీడియోలు, ఫొటోలు చూసి చాలా ఆనందం వ్యక్తం చేశారు. అధునాతన సదుపాయాలతో చదువరులకు ఉపయోగకరంగా ఉన్న గౌతమీ గ్రంథాలయాన్ని సందర్శించడం చాకా ఆనందాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలియజేశారు. గ్రంథాలయ అధికారిణి జీ శ్రీదేవి, గ్రంథాలయ సిబ్బంది ద్రాక్షావళి, కమలాదేవి, కుమారి, వంగా స్వామి, ఉదయసుశ్రీ, రంగారావు పాల్గొన్నారు.

అల్లం అప్పారావుకు ఘన నివాళి

కాకినాడ (మనసులో మాట) మే 20.. జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ ఫౌండర్, ఉపకులపతి కీర్తిశేషులు అల్లం అప్పారావు 3 వ వర్ధంతి సందర్భంగా బుధవారం కాకినాడ భానుగుడి సెంటర్ లోని ఎస్.ఎన్ అసోసియేట్స్ కార్యాలయంలో జరిగిన వర్ధంతి సభలో ప్రముఖ ఇంజనీర్ గట్టి సత్యనారాయణ, తదితరులు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లం అప్పారావు అందరి వారని అనేక మందికి అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. అందుకే అల్లం అప్పారావు అందరి వాడు అయ్యారని అన్నారు. అల్లం అప్పారావు అభిమాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాట్నం వెంకట రత్నాలు మాట్లాడుతూ అల్లం అప్పారావు శిష్యులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని, జేఎన్టీయూ కాకినాడ ఫస్ట్ వైస్ ఛాన్సిలర్ గా యూనివర్సిటీని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. విశాఖపట్నంలో గాని కాకినాడలో గాని అల్లం అప్పారావు కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేయడానికి ప్రయత్నిస్తామని రత్నాలు అన్నారు. ఈ కార్యక్రమంలో రమణి,లావణ్య, సునీత,శివాని, లహరి,శ్యామల,లక్ష్మి, ఏడుకొండలు, సుబ్రహ్మణ్యం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇల్లు నమోదు కావాలి ఎవ్వరూ మిగిలిపోకూడదు

- గృహగణనపై కమిషనర్ రాహుల్ మీనా

- ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూం నెంబర్ 9494060060 ఏర్పాటు

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇప్పటి వరకు మీ ఇంటికి రాకపోయినా, మీ ఇల్లు ఇంకా నమోదు కాకపోయినా ఆందోళన చెందవలసిన అవసరం లేదని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. కంట్రోల్ రూమ్ 9494060060 నెంబర్ కు ఫోన్ చేయడం లేదా వాట్సప్ ద్వారా మీ వివరాలు తెలియపరచి గృహగణనను పూర్తి చేసుకోవచ్చునని నగర ప్రజలకు సూచించారు. కనుక దేశాభివృద్ధికి కీలకమైన జనాభా లెక్కల సేకరణలో ప్రజలు భాగస్వాములు కావాలని.. ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన సమాచారం అందించి సహకరించాలని కోరారు. అలాగే స్వీయగణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సమయంలో ఏమైనా తప్పులు నమోదు అయినట్లయితే.. ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటి ఎన్యుమరేషన్ సమయంలో వాటిని సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. తాళం వేసిన ఇళ్లు, అందుబాటులో లేని స్థానికుల సమాచారం విషయంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రికార్డుల నమోదులో ఖచ్చితత్వం పాటించాలని, ఏ ఒక్క ఇంటిని వదలకుండా ప్రతి గడపకూ వెళ్లాలని స్పష్టం చేశారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

- పిఆర్‌సి పురం లో సేవా కార్యక్రమాలు

అనపర్తి (మనసులో మాట), మే 20: ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు జూనియర్ ఎన్టీఆర్, జన్మదిన వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలకు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కర్రి బుల్లి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు గ్రామంలో 150 మొక్కలు నాటడం జరిగింది, చలివేంద్రంలో 500 మందికి సబ్జా రస్నా పంపిణీ, వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు, అంతకు ముందు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు, మాజీ ఉపసర్పంచ్ ద్వారంపూడి తాతారెడ్డి, కర్రి శ్రీనివాస రెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి , నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి , కర్రి వెంకటరెడ్డి , నల్లమిల్లి బ్రహ్మారెడ్డి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు గొలుగూరి సందీప్ రెడ్డి, నల్లమిల్లి సతీష్ రెడ్డి ,కొవ్వూరి సాయి కిరణ్ రెడ్డి, అత్తిలి సుధీర్ , తీగిరెడ్డి శ్రీను ,పోతురాజు తదితరులు ఈ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ముందుగా అప్సర థియేటర్ వద్ద కేక్ కట్ చేసి ఎన్టీయర్ జన్మదిన పండగ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సినిమా థియేటర్లో నెక్స్ట్ సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ జెండాలు పట్టుకుని చిందులు వేశారు. జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా అప్సర థియేటర్లో ఊసరవెల్లి సినిమా సెకండ్ రిలీజ్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు థియేటర్ ముందు కాసేపు సందడి చేశారు. నెక్స్ట్ సీఎం జూనియర్ ఎన్టీఆర్ అంటూ జెండాలు, ఫొటో బ్యానర్స్ పట్టుకొని ధియేటర్లో స్క్రీన్ ముందు చిందులు వేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు గొర్రెల రమణ మాట్లాడుతూ తమ అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజంటే తమకు పండుగ రోజని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కడియం శివనాయుడు మాట్లా డుతూ మనం చేసే చిన్న సహాయమైనా వంద మంది కలిస్తే పెద్ద సహాయంగా మారుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో గౌరవ అధ్యక్షుడు బిక్కిన సాంబు, నగర కార్యదర్శి అనపర్తి నవీన్, చైతన్య నాయుడు, వడ్లమూరి సుబ్రహ్మణ్యం, బీ రాజు, గంధం బాబీ, కట్టా వెంకటేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి భరోసాగా సీఎం సహాయ నిధి - కాకినాడ రూరల్ కో-ఆర్డినేటర్ బాబి

కాకినాడ (మనసులో మాట) మే 20.. ప్రజారోగ్యానికి భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని, దీని ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన వారికి ఆర్థికంగా గొప్ప చేయూత లభిస్తుందని కాకినాడ రూరల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) అన్నారు. బుధవారం ఆయన కార్యాలయం లో నియోజకవర్గం లోని ముగ్గురికి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి హయాంలో సీఎం సహాయనిది పేదలకు అందని ద్రాక్షలా ఉండేదని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతోందన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవతో పాటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు కూడా ఈ సహాయ నిధి తోడ్పాటుగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్ గౌడ్, తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాందేవు సీతయ్య దొర, కరప మండలం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుల్లిపల్లి శ్రీనివాస్,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కౌజు నెహ్రూ, గుబ్బల భాస్కరరావు, పబ్బినేడి సోమరాజు, చెల్లిబోయిన సూర్యప్రకాశరావు, కాకరపల్లి చలపతిరావు, కంచుమర్తి లావణ్య,గుడాల లోవరాజు, పొదరుపు ఉమా, పిల్లి వీరభద్రరావు, మార్కండేయులు, మందరపు చిట్టిబాబు, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు

నూజివీడులో మెడికల్ షాప్స్ బంద్

నూజివీడు (మనసులో మాట) మే 20: నూజివీడు నియోజకవర్గంలో మందుల షాపులను బుధవారం మూసివేసి బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు మెడికల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు యెలినేని జ్యోతి బస్ మాట్లాడుతూ అసోసియేషన్ జాతీయ స్థాయి పిలుపుమేరకు బంద్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆన్లైన్ మెడిసిన్స్, వైద్య నిపుణుల సలహాలు లేకుండా ప్రాణాంతకమైన మందులు డోర్ డెలివరీ చేయడం పై పోరాడుతున్నట్లు వివరించారు. అనేక రకాల అత్యవసరమైన మందులు అనుభవం కలిగిన వైద్య నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే వినియోగించవలసి ఉంటుందన్నారు. అలాంటి ఎమర్జెన్సీ మందులను సైతం ఆన్లైన్ ద్వారా పంపిణీ చేయడంతో ప్రజల ఆరోగ్యం, ప్రాణాలతో ఆటలాడటం ఎంతవరకు సమంజసం అన్నారు. తమ ప్రయత్నంగా అసోసియేషన్ పిలుపుమేరకు పోరాటంలో భాగంగా ఒకరోజు బంద్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్లైన్ మెడిసిన్స్ సప్లై నిలిచే వరకు తమ పోరాటం వివిధ రూపాలలో కొనసాగుతుందన్నారు. కార్పొరేట్ సంస్థలు అధిక డిస్కౌంట్ల పేరుతో మందుల విక్రయం నిలిపివేయాలన్నారు. నకిలీ మందులను డోర్ డెలివరీ చేసే విధానానికి స్వస్తి పలకాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి, డోర్ డెలివరీ చేసే మెడిసిన్స్ ప్రక్రియకు పుల్ స్టాప్ పెట్టాలని డిమాండ్ చేశారు. నూజివీడు పట్టణంలోని రాజీవ్ సర్కిల్ నుండి చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వరకు మందుల షాపు యజమానులు, సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు.

మానవాళికి మనుగడ కి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ వినియోగం

కాకినాడ (మనసులో మాట) మే 20.. నేడు ప్లాస్టిక్ వినియోగం నిత్యవసర వస్తువుగా అనివార్య మైనప్పటికీ అది మానవాళికి పెనుముప్పుగా మారిందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ. కృష్ణమోహన్ చెప్పారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కృష్ణమోహన్ వస్త్ర సంచులను బుధవారం అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు మిల్లీ మీటర్ల కంటే తక్కువ పరిమాణంలో ఉండే ప్లాస్టిక్ సంచులలో వేడి వేడి ఆహార పదార్థాలు వేయడం వలన అవి కరిగి శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఈ ప్లాస్టిక్ సంచులు డ్రైన్లు లో పడి మురుగు నీరు పారకుండా అడ్డుకుంటున్నాయని అన్నారు. ప్లాస్టిక్ పునర్వినియోగం చాలా తక్కువ శాతం లో జరుగు తుందన్నారు. ప్లాస్టిక్ సంచుల స్థానే వస్త్ర సంచులను వినియోగించాలన్న ఉద్దేశంతో వీటిని పంపిణీ చేస్తున్నట్లు కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు

వాడపల్లి వెంకన్న ఆలయ అన్నదాన పథకానికి రూ లక్ష విరాళం

కొత్తపేట మనసులో మాట) మే 20.. కోనసీమ తిరుమల గా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే అన్నదాన పథకానికి మండపేట మండలం అత్తమూరు ఘమ గ్రామానికి చెందిన కర్రీ సత్యనారాయణ రెడ్డి, సీతమ్మ దంపతులు రూ1లక్ష విరాళాన్ని చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లకు అందజేశారు దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు,స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

అయ్యప్ప స్వామి దేవస్థానం అనపర్తిలో ఘనంగా అన్న సంతర్పణ

అనపర్తి (మనసులో మాట), మే 20: అనపర్తి మండలం అనపర్తి కెనాల్ రోడ్డు లోని అభినవ శబరిమలగా 18 మెట్ల తో విరాజిల్లుతున్న, శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద ప్రతి బుధవారం జరిగే అన్న సంతర్పణ, ఈవారం స్వర్గీయ సత్తి సత్తిరెడ్డి, భార్య సరోజినీల జ్ఞాపకార్థం కుమారుడు సత్తి రామచంద్రారెడ్డి, సత్యవేణి దంపతులు ఆర్థిక సౌజన్యంతో అన్న సంతర్పణ జరిగినది, ఇంకనూ ఎవరైనా భక్తులు, దాతలు అన్న సంతర్పణ చేయాలనుకుంటే ముందుగా ఆలయ కమిటీ సభ్యులు సబ్బెళ్ళ సత్యనారాయణ రెడ్డి,తేతలి త్రినాథ రెడ్డి, గురు భవాని నల్లమిల్లి భాస్కర రెడ్డిలకు తెలియజేయవలసిందిగా కోరుచున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ అభినవ శబరిమల అనపర్తి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్పను దర్శించుకుంటే భక్తులు వారి కోరిన కోర్కెలు తీరతాయని ఆలయ అర్చకులు తెలియజేస్తున్నారు.

కోనసీమ లో 45 డిగ్రీల ఉష్ణోగ్రత

- తీవ్ర ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు

అమలాపురం (మనసులోమాట) మే20: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం 45 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయింది. దీంతో జిల్లాలోని ప్రజలు తీవ్ర ఉక్కపోతతో అల్లాడిపోయారు. ఉదయం 11 గంటల నుండి రోడ్లపై జనసంచారం తిరగలేదు. దీంతో రోడ్లన్నీ నిర్మాణస్యంగా మారాయి. ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు చేస్తున్న హెచ్చరికలు నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రత తో ఎండలు వడగాల్పులు వీస్తున్నాయి. వారం రోజులు పాటు అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరూ బయట తిరగొద్దని వైద్యాధికారులు సూచిస్తున్నారు. ఈ వేడిలో ప్రయాణం చేస్తే వడగాల్పులకు గురైప్రాణపాయం కూడా సంభవచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏదైన అత్యవసరమైన పని ఉంటే ఉదయం 11 లోపు ముగించుకుని తిరిగి సాయంత్రం నాలుగు గంటల తర్వాత పని మొదలుపెట్టాలని అధికారులు సూచిస్తున్నారు. వేడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా ప్రజలు ఎవరు ఆశ్రద్ధచేయవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

జిల్లాలో తీవ్రమైన వేడి వాతావరణం అప్రమత్తంగా ఉండండి

ఏలూరు, మే, 20(మనసులో మాట).. ఏలూరు జిల్లాలో ఈనెల 26 వతేదీ వరకు తీవ్రమైన వేడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండవచ్చన్న వాతావరణ హెచ్చరికల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో రాబోయే ఏడు రోజులకు ప్రాధాన్యత, తక్షణ సన్నద్ధత, ఉపశమన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు , అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో వేడి వాతావరణంలో అనారోగ్యం మరియు మరణాల నివారణ, ప్రజల రక్షణ, మరియు అత్యవసర సేవల కొనసాగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వడగాలుల సన్నద్ధతపై ప్రజలకు చేయవలసినవి, చేయకూడని పనులపై అందుబాటులో ఉన్నచోట, ఎలక్ట్రానిక్ బోర్డులపై హెచ్చరికలు మరియు ప్రజా భద్రతా సందేశాలను ప్రదర్శించాలన్నారు.. బస్ స్టాండ్‌లు, మార్కెట్లు, కూడళ్లు, కార్మిక అడ్డాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు,

ఆశ్రయ కేంద్రాలు మరియు ఇతర రద్దీ ప్రాంతాలలో తగినంత త్రాగునీటి ఏర్పాట్లు ఉండేలా చూడాలని, శీతలీకరణ షెల్టర్లు మరియు నీడ ఏర్పాట్లు, అవసరమైన చోట చలివేంద్రాలు, తాత్కాలిక నీటి కియోస్క్‌లు మరియు ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని, నీటి కొరత ఎక్కువగా ఉండే నివాస ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసర పరిస్థితులలో స్పందించడం కోసం మున్సిపల్ కమిషనర్లు , జిల్లా పరిపాలన, వైద్య & ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, విద్య, అగ్నిమాపక సేవలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పట్టణ స్థానిక సంస్థల స్థాయిలో మరియు వార్డు స్థాయిలో నోడల్ అధికారులను నియమించాలని,రోజువారీ పర్యవేక్షణ కోసం వార్డు కార్యదర్శులు,పారిశుధ్య కార్యదర్శులు,ఇంజనీరింగ్ సిబ్బంది, పట్టణ ప్రణాళిక సిబ్బంది, వార్డు వాలంటీర్లు / క్షేత్రస్థాయి కార్యకర్తలకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించాలన్నారు.పట్టణ స్థానిక సంస్థలు వీధి జంతువులు మరియు పక్షుల కోసం తగిన బహిరంగ ప్రదేశాలు, పార్కులు, మార్కెట్లు మరియు ఇతర ప్రదేశాలలో నీటి గిన్నెలు / మట్టి కుండలను ఏర్పాటు చేయాలని,వాటిని శుభ్రంగా ఉంచి, క్రమం తప్పకుండా నింపేలా చూసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు , అధికారులు రాబోయే ఏడు రోజుల పాటు ప్రతిరోజూ సన్నద్ధతా చర్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని మరియు క్షేత్రస్థాయి అమలులో ఎలాంటి అలసత్వం లేదని నిర్ధారించుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాలుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ పిసిఆర్ సభ్యురాలు డాక్టర్ నాగ మానస

అమలాపురం (మనసులోమాట) మే 20, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డాక్టర్ నాగ మానస, ఉప్పల గుప్తం మండలం పేరాయి చెరువు వద్ద జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఏడేళ్ల బాలుడి అయితా బత్తుల వెంకట్ జస్వంత్ కుటుంబాన్ని పరామర్శించారు. దురదృష్టకర సంఘటన పట్ల ఆమెతీవ్ర విచారం వ్యక్తం చేసి, మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో బాలల హక్కుల కమిషన్ మీ కుటుంబానికి అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలల భద్రత,

రహదారి భద్రతపై అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె వివరించారు. స్థానిక నివాసితులతో మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలపై పిల్లలను రవాణా చేసేటప్పుడు తల్లిదండ్రులు, వాహనదారులు అత్యంత జాగ్రత్త వహించాలని డాక్టర్ నాగ మానస తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి విషాద సంఘటనలు జరగకుండా రహదారి భద్రతా చర్యలను పటిష్టం చేయాలని సంబంధిత అధికారులకు ఆమె విజ్ఞప్తి చేశారు ఆమె వెంట ఎంపీడీవో, ఎంఈఓ, అమలాపురం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వై కే డి రమాదేవి, సూపర్వైజర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది ఎం. మహాలక్ష్మణ్, స్కూల్ హెచ్ఎం, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ వర్కర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు..

నూకాలమ్మ అమ్మ వారి దేవస్థానంలో సప్తమ వార్షికోత్సవ ముగింపు వేడుకలు ...

జంగారెడ్డిగూడెం మే 20 మనసులో మాట.. జంగారెడ్డిగూడెం పట్టణంలోని నూకాలమ్మ అమ్మవారి సప్తమ వార్షిక మహోత్సవాల ముగింపు వేడుకలు మూడవ రోజు ఘనంగా ముగిశాయి. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి చిటికెన రాంబాబుల ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో

ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కనుపర్తి లక్ష్మీ నరసింహ ధనకుమార్ మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ కార్య నిర్వహణలో అత్యంత శ్రద్ధ చూపించడం వల్ల భక్తులు ఆనందాన్ని పొందుతున్నారని కొనియాడారు. ఆలయ గౌరవ సలహాదారు ఈమని శశి కుమార్ శర్మ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణంలో పలు ఆలయాల నిర్మాణంతో అమ్మవారి శోభ ప్రారంభమైందని అందులో నూకాలమ్మ అమ్మవారి ఆలయం మరింత శోభాయమానంగా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు వరుసలో ఉంటుందని ఆలయ నిర్మాణం చేసి ఏడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగే సప్తమ వార్షికోత్సవ వేడుకల్లో అమ్మవారికి వైభవంగా జలాభిషేకంతో పాటు మంగళవారాన్ని పురస్కరించుకుని ఆలయంలో 108 మంది స్త్రీమూర్తులతో హనుమాన్ చాలీసా పారాయణ చేయించడం విశేషం అన్నారు. సర్వదేవత ఆవిర్భావం అమ్మవారి నుంచేనని సర్వదేవత ఆరాధన అమ్మవారికి చెందుతుందని ఇటువంటి విశేష కార్యక్రమా లు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు ధన్యులని, అదేవిధంగా రేపటి రోజు జరిగే మహా పూర్ణాహుతిలో సైతం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ రామలక్ష్మి దంపతులు అమ్మవారికి జరిగిన విశేష కైంకర్యాలలో పాల్గొని అమ్మవారికి విశేష సేవలు అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వరరావు ఆలయ ప్రధాన కార్యదర్శి చిటికెన రాంబాబులతో ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులందరికీ అన్న సమారాధన నిర్వహించారు.

వేముల వెంకట సీతారామారావు (డెకనాల్ రాంబాబు) అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.పెనుమర్తి రాంకుమార్,పరిమి సత్తిపండు, మండపల్లి సోంబాబు, పసుమర్తి సాయి తదితర పట్టణ ప్రముఖులు అమ్మ వార్లను దర్శించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిట్టూరి సర్వేశ్వరరావు,పోలుపర్తి రాము చింతకాయల అచ్చిరాజు, షేక్ షాను రొంగల సత్యనారాయణ తదితర ఆలయ కమిటీ సభ్యులు, నూకాంబిక సేవా బృందంసభ్యులు మహిళా కమిటీ సభ్యులు మరియు గ్రామ భక్త మహా జనులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసి, అన్న ప్రసాద వితరణ లో పాల్గొన్నారని ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి

- ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్

రంప చోడవరం (మనసులో మాట) మే 20.. పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరుఐ టీ డి ఏ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మొత్తం 61 అర్జీలు స్వీకరించ బడినట్లు తెలియజేస్తూ వాటిని ఆన్‌లైన్ ద్వారా సంబంధిత శాఖలకు పంపించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా, సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారం అందించడం అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అర్జీలను హేతుబద్ధంగా పరిశీలించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని తెలిపారు.అదే విధంగా ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, గైర్హాజరైన పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. రామతులసి (ఏపీవో టీ డబ్ల్యు), జి. మురళి (ఈఈ ట్రైబల్ వెల్ఫేర్), పి. దేవరాజు (డిఎం జిసిసి), డా. యు. వెంకటేశ్వర్లు (అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ)తో పాటు నాలుగు మండలాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,ఎంపిడివోలు, తహసీల్దారులు, సీడీపీవోలు, ఎంఈవోలు ,ఎంఎఓలు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, ఏపీఎంలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమానికి హాజరైన అర్జీదారుల కోసం పథక నిర్వహణ అధికారులు చల్లని మజ్జిగ పానీయాన్ని ఏర్పాటు చేయగా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

థలసేమియా చిన్నారులకై మహా రక్తదాన శిబిరం

- 100 కి పైగా యూనిట్ల రక్తం సేకరణ స్వయంగా 64వ సారి రక్తదానం...

- స్ఫూర్తిగా నిలిచిన చేయూత ప్రెసిడెంట్ ఎం. రవికుమార్

కాకినాడ (మనసులో మాట) మే 20 కాకినాడ నగరం లోని థలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్ లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించిన మహా రక్తదాన శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో దాతల నుండి 100 కి పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రాజశేఖరం విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న థలసేమియా చిన్నారుల కోసం చేయూత చారిటబుల్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎంతగానో అభినందించారు. రక్తాన్ని ల్యాబొరేటరీలలో తయారు చేయలేమని, కేవలం మానవత్వంతో చేసే రక్తదానం ద్వారానే ప్రాణాలను కాపాడగలమని పేర్కొన్నారు.ఈ శిబిరంలో ఒక విలక్షణమైన ఘట్టం చోటుచేసుకుంది. చేయూత చారిటబుల్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎం. రవికుమార్ స్వయంగా ముందుకు వచ్చి 64వ సారి రక్తదానం చేశారు. రవికుమార్ ఈ సుదీర్ఘ రక్తదాన ప్రయాణాన్ని సమాజం పట్ల ఆయనకున్న బాధ్యతను ఎమ్మెల్సీ రాజశేఖరం ప్రత్యేకంగా కొనియాడారు. కేవలం పిలుపు నివ్వడమే కాకుండా, తానే స్వయంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.అనంతరం ఎం. రవికుమార్ మాట్లాడుతూ కాకినాడ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో థలసేమియా పిల్లలకు ఎదురవుతున్న తీవ్ర రక్త కొరతను తీర్చడానికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ పిలుపు నందుకుని 100 మందికి పైగా స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేసినందుకు దాతలందరికీ ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదాతలందరికీ ఎమ్మెల్సీ రాజశేఖరం చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసా పత్రాలు చేయూత జ్ఞాపికలను (మేమేంటోస్) అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, చేయూత చారిటబుల్ సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించారు

జంగారెడ్డిగూడెంలో బుధవారం జూనియర్ ఎన్టీఆర్ 43 వ బర్త్ డే సంబరాలు...

జంగారెడ్డిగూడెం మే 20 (మనసులో మాట).. జంగారెడ్డిగూడెం సందర్భంగా స్థానిక లక్ష్మీ థియేటర్ వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది లక్ష్మీ థియేటర్ ఎదురు గా మెయిన్ రోడ్డు మీద మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే బుట్టాయిగూడెం రోడ్డులో ఉన్న

అమ్మప్రేమ స్వచ్ఛంద సేవ సంస్థ వద్ద చిన్నపిల్లలకు భోజనాలు ఏర్పాట్లు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జంగారెడ్డిగూడెం పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ .కుటుంబరావు పాల్గొని. యువత ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేసి ప్రజలకు ఉపయోగపడాలని చెడు వ్యసనాలకి దూరంగా ఉండి మరిన్ని మంచి సేవాకరము కార్యక్రమాలు చేయాలని అభిమానులను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది.. పట్టణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు కోనేటి చంటి, మాట్లాడుతూ నందమూరి తారక రామారావు (జూఎన్టీఆర్) ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని అలాగే మంచి మంచి సినిమాలు తీసి ప్రజలకు ఉపయోగపడే విధంగా సినిమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి స్వీట్స్ అప్పారావు, మంచి త్రినాథ్ శీలామంతుల రాంబాబు, ఆటో ఎన్టీఆర్, గెడ అంజి ఎం. చిట్టిబాబు, సుర చిన్న కార్తీక్ చౌదరి ఏడుకొండలు కాగితాల రాంబాబు మణికంఠ ప్రవీణ్. మరియు ఇతర ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు

'శ్రీ గురు విద్యా వాచస్పతి' పురస్కారాన్ని అందుకున్న కృష్ణ మోహన్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: స్థానిక ఎన్ఎస్ బీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు వరాహగిరి కృష్ణమోహన్ 'శ్రీ గురు విద్యా వాచస్పతి' పురస్కారాన్ని అందుకున్నారు. అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం (ఆంధ్ర ప్రదేశ్ విభాగం) బుధవారం జమ్మలమడుగు శ్రీ రంగనాథ స్వామి కల్యాణ మండపంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కృష్ణ మోహన్ కు ఈ పురస్కారాన్ని అందజేశారు. వినూత్న విద్యా బోధన, సామాజిక సేవా కార్యక్రమాల్లో వారి పాత్ర, మున్నగు అంశాలను పరిగణనలోకి తీసుకుని వారిని శ్రీ గురు పురస్కారానికి ఎంపిక చేశామని నిర్వాహకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమల తిరుపతి దేవస్థాన సిద్ధాంతి దైవజ్ఞ బ్రహ్మశ్రీ తంగిరాల కృష్ణ ప్రసాద్ శర్మ పాల్గొని, కృష్ణ మోహన్ కు ఈ అవార్డు బిరుదు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, ఏ హనుమాన్ శాస్త్రి, తిరుపతి సంస్కృతి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ కృష్ణమూర్తి, రాష్ట్రపతి పురస్కార గ్రహీత రంగాచార్యులు పాల్గొన్నారు.

మండపేటలో వడగాలుల నేపథ్యంలో

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

కమీషనర్ టీవీ రంగారావు...

మండపేట (మనసులో మాట) మే 20.. రానున్న వారం రోజులు అధిక వడగాలులు వీచే అవకాశం ఉండటంతో మండపేట పురపాలక సంఘం అప్రమత్తమైంది. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కమీషనర్ టి.వి. రంగారావు తెలిపారు.మే 20 నుంచి 26వ తేదీ వరకు వడగాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో వడదెబ్బ, తాగునీటి సమస్యలపై తక్షణం స్పందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని ఆయన వివరించారు. మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని కమీషనర్ సూచించారు. చల్లటి నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం తరచూ తీసుకోవాలని కమీషనర్ సూచించారు. తాగునీటి కొరత ఏర్పడినా, వడదెబ్బకు గురైనా వెంటనే కంట్రోల్ రూమ్ నంబర్ 08855-233002 కు ఫోన్ చేయాలని కోరారు. రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కమీషనర్ టీవీ రంగారావు పేర్కొన్నారు.

పాస్టర్ అభినయ దర్శన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

- కల్పిత దాడి ఉదంతాన్ని 24 గంటల్లో ఛేదించిన ఎస్పీ అమిత్ బర్దర్‌కు ధన్యవాదాలు

పిఠాపురం, (మనసులో మాట)మే 20: పాస్టర్ అభినయ దర్శన్ తనపై దాడి జరిగిందంటూ కొంతమందితో కలిసి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి, సమాజంలో మత విద్వేషాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని విశ్వ హైందవ పరిషత్, జయ హనుమాన్ సేవా సమితి ప్రతినిధులు ఆరోపించారు. బుధవారం స్థానిక రాజరాజేశ్వరి భవన్ నందు నిర్వహించిన పత్రికా సమావేశంలో విశ్వ హైందవ పరిషత్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, సురేంద్ర దత్త మాట్లాడారు. ప్రజలను తప్పుదోవ పట్టించి భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నించిన అభినయ్ దర్శన్‌పై ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు సమాజ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తాయని, మతాల మధ్య విభేదాలు సృష్టించి సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఖండనీయమని పేర్కొన్నారు.

ఈ తప్పుడు దాడి ఉదంతాన్ని పూర్తిగా ఛేదించి, మత విద్వేషాలు వ్యాపించకుండా 24 గంటల్లోనే నిజాన్ని బయటపెట్టిన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాజంలో శాంతి, సామరస్యాలు కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని, దానికి విరుద్ధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి మణికుమార్, పిఠాపురం సహాయ కార్యదర్శి సిహెచ్ వెంకట రమణ, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను అధికారులు తక్షణమే పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్

కాకినాడ (మనసులో మాట) మే 20 ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన అర్జీలు పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యతగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ అధికారులను కోరారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అమలుపై జిల్లా అధికారులకు ప్రత్యేక పునశ్చరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ హాజరై ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో అధికారులు పాటించ వలసిన ప్రాధాన్యతలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సంతృప్తికరమైన, సమగ్రమైన పరిష్కారాలను అందించే వ్యవస్థే సుపరిపాలనను ప్రతిబింబిస్తుందని, అందుకే పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అధికారులు పిజిఆర్ఎస్ పిర్యాదులను అంకిత భావనతో పరిష్కరించి, ప్రజల హర్షాన్ని చూరగొనాలని కోరారు. ప్రతి అధికారి ఉదయం కార్యాలయానికి వచ్చిన వెంటనే మొదటి పది నిమిషాలలో పిజిఆర్ఎస్ పోర్టల్ ను తెరిచి నమోదైన ఫిర్యాదులు, వాటి పరిష్కార ప్రగతిని పరిశీలించాలని, నిర్దిష్ట గడువు లోపే వాటి పరిష్కారానికి చర్యలు ప్రాధాన్యతగా చేపట్టాలన్నారు. ఫిర్యాదు దారులతో వ్యవహార పరమైన అంశాలలోను, ఫిర్యాదుల పరిష్కారంలో విధాన పరమైన అంశాలలోనూ తప్పిదాలకు తావు ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ డా. టి.తిప్పే నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చూపిన చొరవే వారి పనితీరుకు గీటురాయిగా నిలుస్తుందని, పెర్ ఫార్మెన్స్ ఇండికేటర్లలలో ఈ అంశాన్ని ఒకటిగా చేర్చబోతున్నారని తెలియజేశారు. అనంతరం పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వాసుదేవరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ లో అనుసరించవలసిన విధానాలను, నివారించాల్సిన పొరపాట్లను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

అక్రమ లేఅవుట్ పనులను ఆపాలి

- సామాజిక కార్యకర్త సూరవరపు సత్తిరాజు డిమాండ్..

- ప్రభుత్వ భూమిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరిక

పిఠాపురం, (మనసులో మాట)మే 20: పిఠాపురం సిఎంసీ ఆసుపత్రి సమీపంలో వివాదాస్పద ప్రభుత్వ భూమిలో సాగుతున్న ప్రైవేటు లేఅవుట్ పనులను తక్షణమే నిలిపివేయాలని సామాజిక కార్యకర్త సూరవరపు సత్తిరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా తాము ఫిర్యాదులు చేస్తుంటే అధికారులు వాటిని పెడచెవిని పెడుతున్నారని మండిపడ్డారు. గత మూడు నెలలుగా ఈ అక్రమ నిర్మాణాలపై అధికారుల చుట్టూ తిరుగుతున్నా, పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించకుండా ప్రైవేటు వ్యక్తులు పనులు చేసుకునేలా అధికారులు ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. జిల్లా, మండల సర్వేయర్ల ద్వారా సరిహద్దు కొలతలు తేల్చే వరకు పనులను ఆపకపోవడం వెనుక అధికారుల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వారే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. తన ఫిర్యాదులను అవహేళన చేసిన అధికారుల తీరుకు నిరసనగా త్వరలోనే నిరాహార దీక్షకు కూర్చుంటానని సత్తిరాజు హెచ్చరించారు.

ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న లేఔట్ అనుకుని ఉన్న స్థలంలో నిర్వాహకులు రోడ్లు నిర్మాణం చేపట్టుతుండడం తీవ్ర వివాదంగా మారుతుంది. అధికారులు ఆక్రమణదారులకు మద్దతుగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి..

వాడపల్లి వెంకన్న ను దర్శించిన తిరుపతి విజిలెన్స్ ఎస్పి జనార్దన్ నాయుడు

కొత్తపేట, (మనసులో మాట) మే 20.. ఏడు శనివారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం తిరుపతి విజిలెన్స్ ఎస్పి జనార్దన్ నాయుడు దంపతులు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. చైర్మన్ ముదునూరు వెంకటరాజు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ప్రత్యేక దర్శనం చేయించి స్వామి చిత్రపటాన్న అందజేశారు.

శ్రమశక్తి అవార్డు అందుకున్న టిఎన్టియుసి కార్యదర్శి బండారు సూర్యనారాయణ

కొత్తపేట (మనసులో మాట)మే 20.. ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ ఆధ్వర్యంలో శ్రమశక్తి 2026 అవార్డును విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతులు మీదుగా రాష్ట్ర కొత్తపేట తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి కార్యదర్శి బండారు సూర్యనారాయణ (సూరిబాబు) అందుకున్నారు. కార్మికుల హక్కులు, ప్రయోజనాల కోసం శ్రమిస్తున్న సూరిబాబుకు ఈ అవార్డు రావడం పట్ల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ముదునూరులో మీ భూమి - మీ హక్కు

తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 20 : పెంటపాడు మండలం ముదునూరు గ్రామంలో బుధవారం సాయంత్రం మీ భూమి – మీ హక్కు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై ఫొటోలు ముద్రించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి భూ వివాదాలు లేని పాస్ పుస్తకాలు అందించాలని కృషి చేస్తుందన్నారు. టైలర్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, తహశీల్దార్ ఎం. సునీల్ కుమార్, మాజీ సర్పంచ్ భావన ధాన్యలక్ష్మి, కూటమి నాయకులు ఈతకోట తాతాజీ, కిలపర్తి వెంకటరావు, దాసరి అప్పన్న, పుల్లా బాబి, పసల కొండ, పసుమర్తి రామ్ లక్ష్మణ్, దత్తు ప్రసాద్, జగత్ సోమశేఖర్ (పండు), బూరాడ శ్రీనివాస్, కొనకళ్ళ హరినాథ్, పాలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా గృహ గణన కొనసాగాలి

నూజివీడు (మనసులో మాట) మే 20: నూజివీడు పట్టణంలో జన గణన 2027 లో భాగంగా గృహ గణన కార్యక్రమం వేగవంతంగా కొనసాగిస్తున్నారు. పట్టణంలోని ప్రస్తుతం ఉన్న 32 వార్డులలో కొనసాగుతున్న గృహ గణన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కె పీరయ్య బుధవారం పరిశీలించారు. కమిషనర్ పీరయ్య మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రతి ఇంటి వివరాలు తప్పులు లేకుండా ఆన్లైన్ చేయాలన్నారు. ఇందుకోసం 138 మంది ఎన్యుమరేటర్స్, 23 మంది సూపర్వైజర్లు విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. గృహ గణన వివరాలను ఎప్పటికప్పుడు సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ పరిశీలిస్తున్నట్లు వివరించారు. గృహ గణన కోసం వచ్చే ఎన్యుమరేటర్స్, సిబ్బందికి సహకరించి పూర్తి వివరాలను అందించాలని ప్రజలకు సూచించారు.

పిఠాపురంలో మెడికల్ షాపుల బంద్ సంపూర్ణం

- ఆన్‌లైన్ మందుల అమ్మకాలను నిలిపివేయాలని డిమాండ్
- కోటగుమ్మం సెంటర్లో మజ్జిగ పంపిణీ

పిఠాపురం,(మనసులో మాట)మే 20: అఖిలభారత కెమిస్టుల సమాఖ్య పిలుపులో భాగంగా బుధవారం పిఠాపురం పట్టణ, మండల పరిధిలో నిర్వహించిన మందుల షాపుల బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది.

ది పిఠాపురం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులు పట్టణ వీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టి, తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నిలిపివేయాలని, నకిలీ మందుల విక్రయాలను నివారించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు పంపేందుకు సిద్ధం చేసిన వినతిపత్రాన్ని జనసేన పట్టణ ఇన్‌ఛార్జ్ చిక్కాల వరలక్ష్మికి అందజేశారు. ఈ ఆందోళనలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీబీఎస్ ప్రభాకరరెడ్డి, కె సుధాకర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు. బంద్ నేపథ్యంలో ప్రజల అత్యవసర సేవల కోసం పట్టణంలో రెండు మందుల షాపులను మాత్రం తెరిచి ఉంచారు. ఆందోళన అనంతరం కోటగుమ్మం సెంటర్లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి బాటసారులు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

పెట్రోల్ ధరలు పెంపు అంశం కేంద్ర పరిధిలోనిది...

బీజేపీ ని వైసిపి వారు ఎందుకు ప్రశ్నించరు ?...

ప్రధాని మోదీ అంటే అంటే జగన్ కు భయం - రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ

మండపేట (మనసులో మాట) మే 20 పెట్రోల్ ధరలు పెంపు అంశం కేంద్ర పరిధిలోనిదనీ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ నీ వైసిపి ఎందుకు ప్రశ్నించదనీ నిలదీశారు. నిరసన ప్లే కార్డులో మోదీ ఫోటో వేసే ధైర్యం లేదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం అంటే జగన్ కు భయమని పేర్కొన్నారు.

పెట్రోల్ డీజిల్ ధరలు పెంపుపై వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహించిన విషయం విధితమేనన్నారు. కాగా ఈ అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉందా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను వీరు చేపట్టిన నిరసన ప్లే కార్డులలో ఎక్కడ ముద్రించలేదని తెలిపారు. చంద్రబాబు లోకేష్ ల ఫోటోలతో నిరసన తెలియజేసిన ప్లే కార్డులను ఆయన మీడియాకు చూపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఈ వైసీపీ నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. దీనిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తో సహా రాష్ట్రంలోని వైసీపీ నేతలు అందరూ సమాధానం చెప్పాల్సిందేనని పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంతో కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ధరలు పెంచిందని వివరించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెట్రోల్ డీజిల్ ధరలు దాదాపు ఏడుసార్లు పెంచారని అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పన్నులు ఏ మేరకు తగ్గించుకున్నారో వివరాలు వెల్లడి చేయాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లు ఎవరిని మోసం చేయలేదని స్పష్టం చేశారు. చంద్రబాబు మోసం చేశారంటూ వైసీపీ నాయకులు విమర్శించడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయకత్వంలో ఈ రాష్ట్రానికి రూ 23 లక్షల కోట్ల రూపాయలు వివిధ దేశాలు రాష్ట్రాల నుండి పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. పెట్టుబడులను ఈ రాష్ట్రానికి తీసుకువచ్చి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలిపిన విషయాన్ని గుర్తు చేశారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని ఈ మేరకు ఉద్యోగ కల్పనలో రికార్డు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రికార్డు స్థాయిలో 64 లక్షల మందికి రూ 63 వేల కోట్ల రూపాయలను అందజేసినట్లు వివరించారు. ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే పెంచిన పెన్షన్లు ఇచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్ ఐదేళ్లపాటు 1000 రూపాయలు పెంచి ప్రజలను మోసగించారని విమర్శించారు. అలా కాకుండా అధికారం వచ్చిన వెంటనే పెంచుతామన్న పెన్షన్లను తమ ప్రభుత్వం పెంచిందని వివరించారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చిన్నారులు ఉంటే అంతమందికి తమ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఇంటికి ఒకరికే ఈ పథకాన్ని వర్తింపజేసి ప్రజలను వంచిందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన హామీ మేరకు నాలుగు కోట్ల సిలిండర్లను పంపిణీ చేశామని చెప్పారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. 63.61 కోట్ల ప్రయాణాలు మే ఆరు వరకు చేశారన్నారు. గత టిడిపి హయాంలో ఐదు రూపాయలకే పేదవారికి అన్నం పెట్టే వారని 2019లో వైసీపీ అధికారం చేపట్టిన అనంతరం దీనిని రద్దు చేసిందని విమర్శించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత అన్న క్యాంటీన్లను పున ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 269 కేంద్రాల ద్వారాఅన్నా క్యాంటీన్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9 కోట్ల భోజనాలు వీటి ద్వారా చేశారని చెప్పారు. 46 లక్షల మంది రైతులకు రూ 8980 కోట్లు ఇచ్చారని పేర్కొన్నారు. మురికి కాలువలు పంట కాలువలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇవన్నీ కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా 24 గంటల్లో ఎన్ని దాన్యం తెచ్చుకుంటే అన్ని ధాన్యానికి 24 గంటల్లో సొమ్ములు అందజేస్తున్నారని చెప్పారు. కొందరు రైతులకు అయితే 6 గంటలలోనే ధాన్యం అమ్మిన సొమ్ములు వారికి జమవుతున్న విషయాన్ని గుర్తు చేశారు. మత్స్యకారులు 1,25,000 మందికి ఏడాదికి రూ 20,000 అందజేస్తున్నట్లు తెలిపారు. బిసి, ఎస్ సి సంక్షేమ పథకాలు అమలు వివరించారు.రైతులకు తీవ్ర ఇబ్బంది పెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మైనార్టీ సంక్షేమానికి చేసిన చేసిన కృషి వివరించారు. అలాగే పాస్టర్ల, ఇమామ్ మౌజాన్ లను ప్రభుత్వం ఆదుకున్నట్లూ చెప్పారు.

బహుజనులకు అందజేస్తున్న సహాయాన్ని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు అందజేస్తున్న పథకాలు వివరించారు. పోలవరం ప్రాజెక్టును వైసీపీ నాయకులు పక్కన పెట్టేస్తే తమ ప్రభుత్వం పూర్తి చేసిందని ఈ ఏడాది జులైలోనే దీన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు.అమరావతి రాజధానిని అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. విశాఖ రైల్వే జోన్ సాధించిన విషయం ప్రతిపక్ష వైసిపి మర్చిపోయిందని ఎద్దేవా చేశారు. విశాఖ ఉక్కు తరలిపోకుండా రూ 15,000 కోట్లు తర్వాత రూ తొమ్మిది వేల కోట్లు గ్రాంట్ కింద విశాఖ ఉక్కు పరిశ్రమకు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన రూ పది లక్షల కోట్ల అప్పుకు వడ్డీ రూ 66 వేల కోట్లు అవుతుందని అయినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడ ఆపకుండా నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని కచ్చితంగా అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్ (దొరబాబు), టిడిపి నాయకులు సిరంగి ఈశ్వర్, శెట్టి రవి,సాధనల చక్రపాణి, గుండు తాతరాజు, జక్కల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పనుల్లో జాప్యం లేకుండా లక్ష్యాల సాధన చేయాలి

- అదనపు కమిషనర్ కే.టీ. సుధాకర్

కాకినాడ (మనసులో మాట) మే 20.. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పనులను జాప్యం లేకుండా లక్షల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కే.టీ. సుధాకర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకినాడ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో అదనపు కమిషనర్ కే.టీ. సుధాకర్ ఎల్ఆర్ఎస్ (ఎల్ ఆర్ ఎస్) దరఖాస్తుల త్వరిత పరిష్కారం, జనగణన పనుల తుది పూర్తి, డిజిటల్ డోర్ నంబరింగ్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై బుధవారం సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాన్ని జాప్యం లేకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రజలకు నేరుగా సంబంధం ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. జనగణన పనులను ఖచ్చితత్వంతో పూర్తి చేయడంతో పాటు డిజిటల్ డోర్ నంబరింగ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయం తో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఏసీపీ శ్రీనివాస్ సంబంధిత సిబ్బందికి పలు సూచనలు జారీ చేసి, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డబ్ల్యూ పి ఆర్ ఎస్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్ టీ పి ఎస్) పాల్గొన్నారు.

రైల్వేట్రాక్ వద్ద రక్షణ గోడ నిర్మాణం పై హర్షం

పిఠాపురం, (మనసులో మాట) మే 20: పిఠాపురం గోర్స రైల్వే అండర్ పాస్ సమీపంలోని శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం ఎదురుగా ఉన్న రైల్వేట్రాక్ వద్ద ప్రమాదాల నివారణకు రక్షణ గోడ నిర్మాణం చేపట్టడం పట్ల పీఠం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పందించిన అధికారులకు రైల్వే శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ రైల్వే ట్రాక్ దాటే క్రమంలో భక్తులు, స్థానికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్న విషయాన్ని పీఠం కమిటీ సభ్యులు రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.ప్రజల భద్రతను పరిగణనలోకి తీసుకుని తక్షణమే స్పందించి రక్షణ గోడ పనులు ప్రారంభించినందుకు రైల్వే అధికారులకు పీఠం సెంట్రల్ కమిటీ, భక్తులు, స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న అడ్మిషన్లు

కాజులూరు కాంప్లెక్స్ ప్రత్యేక కార్యాచరణకు మంచి స్పందన

కాజులూరు (మనసులో మాట) మే 20.. కాజులూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరం అనూహ్యంగా అడ్మిషన్లు పెరుగుతున్నాయి. కాజులూరు కాంప్లెక్స్ పరిధిలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్ ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్ ఆధ్వర్యంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి మార్గదర్శకత్వంలో చేపట్టిన ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ మంచి ఫలితాలను ఇచ్చింది. కాజులూరు కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సమన్వయం చేస్తూ రూపొందించిన ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు ప్రతిరోజూ గ్రామాలు, ఆవాస ప్రాంతాలను సందర్శిస్తూ తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు వంటి అంశాలను వివరంగా తెలియజేశారు.పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధిస్తున్న ప్రతిభ, ఉన్నత ఫలితాలను ఉదాహరణగా చూపిస్తూ ప్రభుత్వ విద్యపై అవగాహన కల్పించడంతోపాటు ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి చేస్తున్న ప్రచారం, విద్యార్థుల భవిష్యత్తుపై చూపుతున్న శ్రద్ధ తల్లిదండ్రులను ఆకట్టుకోవడంతో అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కూడా అడ్మిషన్ల పెరుగుదలకు కారణమవుతున్నాయని విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్ తెలిపారు. ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో కాంప్లెక్స్ జాయింట్ సెక్రటరీ దుర్గారా పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురైన రోడ్, స్మశాన వాటికలను పరిశీలించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి (మనసులో మాట), మే 20: పెదపూడి మండలం గండ్రేడు పుంత రోడ్ లో ఆక్రమణలకు గురైన ప్రాశీతాన్ని పరిశీలించి, పుంత రోడ్ మరియు స్మశాన వాటికల స్థలాన్ని పరిరక్షించి, ఆక్రమణదారులలో అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఏదైతే గండ్రేడులో ఆక్రమణలు తొలగించడంలో ఒక సమస్య ఉత్పన్నం కావడం, ఆ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేద్దామని ఇక్కడికి రావడం జరిగిందని, ఏదైతే కుమారప్రియం వరకు వెళ్ళే రహదారి ఉందో దాన్ని ఇటీవల కాలంలో పునర్నిర్మాణం చేస్తా ఉన్నాం. ఈ పునర్నిర్మాణం చేస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఆక్రమణలు తొలగించాలని పెద్దాడ, గండ్రేడు,కుమారప్రియం గ్రామస్తులు కోరారు. ఆ సమయంలో ఆక్రమణదారులు సహకరించలేదు. ఆ సమయంలో తహసీల్దార్ గాని, మిగిలిన అధికారులు గాని ఆక్రమణలు తొలగించడానికి ప్రయత్నం చేస్తే, వారు నా దగ్గరికి రావడం, నేను కొంత సమయం ఇవ్వమని చెప్పడం, అంతవరకు రోడ్డు ఫార్మేషన్ కోసం అవసరమైన మేరకు చేసుకుంటూ వెళ్లి దాదాపు రెండు నెలలు గడిచింది. రెండు నెలల క్రితమే వాళ్ళకి సమాచారం ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ వాళ్ళు నిర్లిప్తంగా ఉండడం ఏదైతే ఈ గ్రామంల పెద్దాడ, కుమారప్రియం రైతాంగం గండ్రేడులో పొలాలు ఉన్న రైతులందరూ కలిసి ఇవి తొలగించకపోతే మాకు ఇబ్బంది వస్తుందనేది చెప్పడం, ఇప్పుడు ఇక్కడికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తే తొమ్మిది మంది పశువులు పెంపకం చేస్తా ఉన్నారు. అందులో ఒక వ్యక్తికి గోశాల కింద ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఒక వ్యక్తి తన కుటుంబ సభ్యుల పేరుపైన మూడు పశువుల పాకలని వేసుకొని అతను అనుభవించడం జరుగుతుంది. అతని గ్రామంలో అతనికి స్థలాలు ఇళ్లు ఉన్నాయి. అందువల్ల నాలుగు ఆ విధంగా పోతే ఇంకా ఐదుగురు మాత్రమే ఉన్నారు. మరి ఐదుగురికి ఏ విధంగా సహాయం చేయాలనేది ఆలోచన చేస్తాం, వారిలో కూడా కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగిందని, అవన్నీ ఒకసారి పరిశీలన చేసి వారికి ఆల్టర్నేటివ్ చూసే విధంగా చూస్తాం. ఏదైతే ఇవాళ రోడ్డు నిర్మాణం కోసం గాని,స్మశానం కొంత ఆక్రమ బలహీన వర్గాలకు చెందిన స్మశాన వాటిక మరియు దళితులకి చెందిన స్మశాన వాటిక లను అక్రమిశీచడం జరిగిందని దానివల్ల ఖననం చేసిన చోట మరల ఖననం చేయాల్సి వస్తుందని వారు పిర్యాదు చేయడం జరిగింది. ఆక్రమణాదారులు వివాదాలు పరిష్కరించడంలో సహకరించాలని కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో పెదపూడి మండల కూటమి నాయకులు,గండ్రేడు గ్రామ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

ఎన్.ఎం.యు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్

ఏలేశ్వరం (మనసులో మమాట)మే 20 నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఏలేశ్వరం డిపో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఉదయం మొదటి డ్యూటీ నుండి ప్రింటెడ్ బ్యాడ్జెస్ ధరించి విధులకు హాజరైయ్యారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు డిపో కార్యదర్శి కే. త్రిమూర్తులు డిపో అధ్యక్షుడు కే. కామేశ్వరరావు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు .ఈ సమావేశం లో ప్రధానమైన డిమాండ్లు విద్యుత్ బస్సులను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందిని నిర్వహించాలని , శ్రీ శక్తి బస్సులలో జీరో టిక్కెట్ ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేసి మిగతా ప్రయాణికులకు టిక్కెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని సిబ్బందిపై పని భారం తగ్గించాలి పి ఆర్ సి కమిటీని నియమించాలని డిమాండ్ చేసారు. అలాగే ముందుగా ఐ ఆర్ ప్రకటించాలన్నారు. పెండింగ్లో ఉన్న 4 డి ఏ లు, లీవ్ ఎన్కాష్మెంట్ ఇవ్వాలన్నారు. మే 13 వ తేది న ప్రభుత్వానికి ఎం.డి కి ఇచ్చిన మెమో రాండంలోని దీర్ఘకాలిక సమస్యలను వరిష్కరించాలని,ప్రయాణికులకు సరిపడా కొత్త బస్సులు కొనుగోలు చేయాలన్నారు. అన్ని కేటగిరీలలోని ఖాళీలను భర్తీ చేయాలని పాత టీమ్ ల స్థానంలో కొత్త టీమ్ లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో డ్రైవర్లు, కండక్టర్లు గ్యారేజీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కులాల మధ్య చిచ్చు రేపడం జగ్గంపేట ఎమ్మెల్యే కు హుందాతనం కాదు

ప్రతి పక్ష నేత పాతంశెట్టి సూర్య చంద్ర ఇంటి పై నెహ్రూ అనుచరుల దాడులను ఖండిస్తున్నాం - మరోతి శివగణేష్

జగ్గంపేట (మనసులో మాట) మే 20 ఈనెల 18వ తేదీన కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో పాతం శెట్టి సూర్యచంద్ర ఇంటి వద్ద జరిగిన ఘర్షణకు సంబంధించి జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ బూరుగుపూడి గ్రామంలో పర్యటించి ఇరువర్గాల బాధితులైన మూరా సత్తిబాబు, పాటం శెట్టి సూర్యచంద్ర లను పరామర్శించి గ్రామంలో శాంతిని, కులాల మధ్య సోదర భావాన్ని పెంపొందించే దిశగా ప్రయత్నం చేయాలని ఇరు వర్గాల వారిని శివ గణేష్ అభ్యర్థించారు.ఈ సందర్భంగా సూర్యచంద్ర ఇంటి వద్ద మరోతి శివ గణేష్ మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గానికి పెద్ద దిక్కు లాంటి ఎమ్మెల్యే నెహ్రూ ప్రతిపక్ష నాయకులు పై భౌతిక దాడులు చేయించి భయభ్రాంతులను చేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని, బాధ్యత కలిగిన పదవిలో ఉండి రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించడం గౌరవం కాదని గుర్తు చేశారు. ప్రజల పక్షాన ప్రతిపక్షాలుగా పోరాటం చేస్తామని, కేసులకు భౌతిక దాడులుకు భయపడేది లేదని శివ గణేష్ అన్నారు. ప్రతిపక్ష నేత సూర్య చంద్ర ఇంటిపై జరిగిన దాడి ని కాంగ్రెస్ పార్టీగా ఖండిస్తున్నామని శివ గణేష్ అన్నారు.ఇరు వర్గీయుల మధ్య సయోధ్య కుదుర్చి గ్రామాలలో శాంతి కరమైన వాతావరణం నెలకొల్పవలసిన బాధ్యత జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ పై ఉందని శివ గణేష్ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఏపీ సి సి జనరల్ సెక్రటరీ డాక్టర్ నక్క సత్యనారాయణ, ఆదమ్ చిన్నయ, బల్లం బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రమణ

- డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చరల్ సీఈఓ, నాటక అకాడమీ చైర్మన్ లతో జీవీ రమణ భేటీ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: ఏపీ రాష్ట్ర నాటక అకాడమీ సభ్యునిగా నియమితులైన జీవీ రమణ (రాజమండ్రి) బుధవారం మంత్రి కందుల దుర్గేష్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతి సచివాలయంలో మంత్రిని కలసి కొద్ది సేపు ముచ్చటించారు. జీవీ రమణకు మంత్రి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. నాటక రంగ అభివృద్ధి, ప్రస్తుత ఆదరణ తదితర అంశాలపై రమణను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. త్వరలో ప్రమాణ స్వీకారం కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేసినట్టు జీవీ రమణ 'మనసులో మాట' ప్రతినిధికి తెలిపారు. అలాగే డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చర్ (విజయవాడ) ముఖ్య కార్యనిర్వహణ అధికారి మల్లికార్జునరావును, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ ని జీవీ రమణ మర్యాదపూర్వకంగా కలిశారు. రమణతో పాటుగా'రాకా' సంస్థ సభ్యులు, వివిధ ప్రాంతాల సభ్యులు హాజరయ్యారు.

క్రైస్తవ్యానికే మచ్చ నకిలీ పాస్టర్ అభినయ్ దర్శన్

క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నిజాన్ని 24 గంటల్లోనే నిగ్గుతేల్చిన ప్రభుత్వం

కాకినాడ (మనసులో మాట) మే 20.. పాస్టర్ ముసుగులో అమాయక ప్రజలను, క్రైస్తవ సమాజాన్ని నమ్మించి వంచిస్తున్న అభినయ్ దర్శన్ అనే నకిలీ పాస్టర్ నిజ స్వరూపాన్ని కేవలం 24 గంటల వ్యవధిలోనే బయటపెట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పోలీసు శాఖకు క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ బుధవారం హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు మోసా అబ్రహం మాట్లాడుతూ నకిలీ పాస్టర్ అభినయ దర్శన్ పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో దైవ సేవకులమనే ముసుగు వేసుకుని, నీచమైన ఆలోచనలతో క్రైస్తవ సమాజానికి మచ్చ తెచ్చే ఇలాంటి నకిలీ వ్యక్తుల సంఖ్య ఈ మధ్యకాలంలో పెరిగిపోవడం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన సేవకులను గుర్తించాల్సిన సమయం వచ్చిందన్నారు. సమాజంలో నిజాయితీగా, నిబద్ధతతో సేవ చేస్తున్న ఎందరో క్రైస్తవ నాయకులకు, నిజమైన దైవ సేవకులకు మద్దతు ఇచ్చేవారు కరువవు తున్నారని. కానీ, అభినయ్ లాంటి మోసగాళ్లను నమ్మి, వారికి సహకరించే శక్తులు ఎందరో ఉన్నారన్నారు. ఇప్పటికైనా క్రైస్తవ సమాజం మేల్కోని. ఇలాంటి మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉంటూ, నిజమైన నాయకత్వాన్ని గుర్తించాలన్నారు. ఆ దుష్టశక్తుల వెనుక ఉన్నది ఎవరనే నిజం ప్రభుత్వం తేల్చాలని , క్రైస్తవ్యంలో ఇంకా పాస్టర్ల ముసుగులో నటన చేస్తున్న వారు చాలా మంది ఉన్నారని, వారిని వెనుక ఉండి ప్రోత్సహిస్తున్న కొన్ని అదృశ్య శక్తులను కూడా బట్టబయలు చేయాల్సిన అవసరం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాన్ని 24 గంటల్లోనే నిగ్గు తేల్చిన ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, హోం మంత్రి వంగలపూడి అనిత,డిజిపి,ఎస్పీ, పోలీసు సిబ్బందికీ క్రిస్టియన్ కౌన్సిల్ తరపున వారందకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. మోజెస్ కుమార్ సెక్రటరీ ఎస్.ప్రభాకర్ పి.సాల్మన్ రాజు సుభాష్ అధిక సంఖ్యలో క్రైస్తవ నాయకులు క్రైస్తవ సంఘ సభ్యులు పాల్గొన్నారు

ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే ఆరిమిల్లి

- విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆత్మీయ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరిమిల్లి దంపతులు

తణుకు (మనసులో మాట), మే 20: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రతిభ కనబరచడం ఎంతో గర్వకారణమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇటీవల విడుదలైన 2026 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వహించిన "ప్రతిభ పురస్కారాల" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను సత్కరించారు.

ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వారి ధర్మపత్ని కృష్ణ తులసి ఆత్మీయ విందులో పాల్గొన్నారు. విద్యార్థుల విజయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ విద్య, నాణ్యమైన బోధనపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగానే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు.

తణుకు నియోజకవర్గం ఉత్తీర్ణతలో ప్రత్యేక గుర్తింపు

రాష్ట్ర సగటు ఉత్తీర్ణత శాతం 73% కాగా, జిల్లా సగటు 77.23 శాతం గా నమోదైన నేపథ్యంలో తణుకు నియోజకవర్గం 81 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు. నియోజకవర్గంలోని మొత్తం 30 పాఠశాలల నుంచి 1635 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 1277 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

జగ్గంపేటలో మెడికల్ షాపులు బంద్ విజయవంతం

జగ్గంపేట (మనసులో మాట) మే 20.. ఆన్లైన్ ఫార్మసీల (ఈ-ఫార్మసీ) అమ్మకాలను వ్యతిరేకిస్తూ ఫార్మసీ వ్యాపార సంఘాల పిలుపు మేరకు బుధవారం దేశవ్యాప్తంగా ఔషధ దుకాణాల బంద్ లో భాగంగా జగ్గంపేటలో మెడికల్ షాపులు మూసివేసి అఖిలభారత కెమిస్ట్రుల సమైక్య ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్లో మందుల అమ్మకాలు నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నిలిపివేయాలని, నకిలీ మందులు అమ్మకాలను నివారించాలని డిమాండ్ చేశారు. వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జగ్గంపేట తహసీల్దార్ జేవియర్ రమేష్, జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు నాళం గోపి, సెక్రటరీ ఎం.గుప్తా, ట్రెజరర్ డి సూర్యప్రకాష్, నాళం సూరిబాబు, రవితేజ చౌదరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగ్గంపేట (మనసులో మాట) మే 20.. జగ్గంపేటలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాధాకృష్ణన్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఐ.టి.ఐ జగ్గంపేట నందు ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ మరియు సివిల్ ట్రేడ్స్ కలవన్నారు. ఱఱుఽఎఅంంఅశీఅం.ఖజూ.స్త్రశీజ.అఅ/ ఱఱ అనే వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకుని,ప్రింట్ కాపీని ఈ నెల 15-05-2026 నుంచి 30-06-2026 తేదీ లోపు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో జగ్గంపేట ఐటిఐ కాలేజీకు వచ్చి వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. పదవ తరగతి ఆపైన చదివిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని - సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9440262266 నంబరు సంప్రదించాలన్నారు.

హెల్మెట్ వాడండి, ప్రాణాలను కాపాడుకోండి...

- కాకినాడ ట్రాఫిక్ పోలీసు

కాకినాడ (మనసులో మాట) మే 20.. కాకినాడ లో ట్రాఫిక్ -1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ డి. రామారావు ల ఆధ్వర్యంలో నగరంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే నగరంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి ఆన్‌లైన్ లోనే నేరుగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు.

మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- 8.23 కోట్ల రూపాయల డీజిల్ సబ్సిడీ - వలసల నివారణే లక్ష్యమని డిప్యూటీ సీఎం కార్యాలయం వెల్లడి

పిఠాపురం,(మనసులో మాట) మే 20: మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి, తీరప్రాంతాల్లో వలసలను నివారించడానికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని పేర్కొంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో 4,578 బోట్లకు గాను 91.48 లక్షల లీటర్ల డీజిల్‌పై ప్రభుత్వం 8.23 కోట్ల రూపాయలని సబ్సిడీగా అందించిన్నట్లు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, డీఆర్డీఏ సహకారంతో ఇంజన్లు, వలలు, బోట్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాల కొనుగోలుకు రూ. 1.13 కోట్ల సబ్సిడీని మత్స్యకారులకు సమకూర్చింది. రక్షణ చర్యలు, మౌలిక వసతులు సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల రక్షణ కోసం ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై ఉచితంగా ట్రాన్స్ పాండర్స్ ఇస్తోందని, ఇవి తుపానులు అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడతాయని వివరించింది. కోనపాపపేట గ్రామంలో మత్స్యకారుల కోసం రూ. 2 కోట్ల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపింది. సముద్ర తాబేళ్లను రక్షించేందుకు వీలుగా అన్ని ట్రాలింగ్ బోట్లకు ఉచితంగా టెడ్ పరికరాలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.

చేపల సంఖ్య పెంపునకు చర్యలు

సముద్రంలో జీవవైవిధ్యాన్ని, చేపల సంఖ్యను పెంచడానికి జిల్లాలో 20 స్థలాలను ఎంపిక చేసినట్లు డిప్యూటీ సీఎం కార్యాలయం పేర్కొంది. ఒక్కో చోట రూ. 20 లక్షల వ్యయంతో కృత్రిమ ల్యాండింగ్ కేంద్రాలను (ఆర్టిఫిషియల్ రీఫ్స్) ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. తీరప్రాంతాల్లో మత్స్యకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసింది.

ఆక్రమణలపై ఉక్కు పాదం - ఎమ్మెల్యే

పెదపూడి (మనసులో మాట) మే 20; రహదారులు, ఖాళీ స్థలాలు,ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. పెదపూడి మండలం గంద్రేడు నుండి కుమారప్రియం రహదారిలో ఆక్రమణలను అధికారులు తొలగించడం ప్రారంభించారు. దీనిపై ఆక్రమణదారులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. బుధవారం క్షేత్రస్థాయిలో ఆయా ప్రాంతాలను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. రెండు గ్రామాల రహదారికి అడ్డంకిగా ఉండటమే కాకుండా, రైతులకు, స్మశాన వాటికకు ఆక్రమణదారులవల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు స్థానిక నేతలు, ఫిర్యాదుదారులు, అధికారులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వివరించారు. 9 మంది ఆక్రమణలకు పాల్పడగా, వారిలో నలుగురు ఇళ్ల పట్టాలు, ఉపాధి హామీ పథకం పశువుల షెడ్డు, ఇతర ప్రయోజనాలు పొందడం జరిగిందని, మిగిలిన వ్యక్తుల ప్రయోజనాలపై కూడా పరిశీలన చేయాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆదేశించారు. ఇప్పటికే రెండు నెలలు గొడుగు ఇచ్చినప్పటికీ ఖాళీ చేయకపోవడంతో చర్యలు తప్పవని రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. తహశీల్దార్ సీతాపతి రావు, ఎంపీడీవో నరేంద్ర రెడ్డి, కూటమి నేతలు పుట్టా గంగాధర్ చౌదరి, కరకుదురు దత్తుడు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు తిబిరి శెట్టి వీరన్న, ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్య కుమారి, గంద్రేడు నేతలు పాల్గొన్నారు

మండుటెండలో ఎమ్మెల్యే దివ్య ప్రజా దర్బార్

తుని (మనసులో మాట) మే 20. వేసవి తీవ్రత ఉన్నా ప్రజల సాదక బాధలు తీర్చేందుకు వెనకాడని ప్రభుత్వ విప్ యనమల దివ్య ఇవాళ కాకినాడ జిల్లా, తుని మండలం, వల్లూరులో ప్రజాదర్బార్ నిర్వహించారు. తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన జరిగిన ప్రజాదర్బార్ కు సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి హాజరైన ఎమ్మెల్యే యనమల దివ్యకు పుష్కర ఎత్తిపోతల పథకం చైర్మెన్ కుర్రా వెంకట రమణ ఆధ్వర్యంలో స్థానిక కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పలు శాఖల అధికారులతో ప్రజాదర్బార్ ను ప్రారంభించిన ఆమె ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అర్జీలను పరిశీలించి చాలా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రధాన సమస్యలకు సంబందించిన అర్జీలను పరిశీలనార్థం అధికారులకు పంపించిన ఆమె వీటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అంతకు ముందు పుష్కర చైర్మన్ కుర్రా రమణ స్వంత నిధులతో నిర్మించిన రచ్చబండను ఎమ్మెల్యే యనమల దివ్య కుర్రా రమణ,కొత్తూరు బుజ్జి,దాసరి ఈశ్వరరావు లతో కలిసి ప్రారంభించారు. తాహాశీల్దార్ గిడుతూరి ప్రసాదరావు, ఎంపీడీవో మరిడియ్య,,కరపా అప్పారావు మోతుకూరి వెంకటేష్, సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి రామలింగేశ్వరరావు, పరవాడ తాత బాబు,బొప్పన రాము,చోడిశెట్టి గణేష్, చిటికెల శ్రీనివాసరావు, అరిగెల నర్సింహమూర్తి,అప్పన రమేష్, తమరాన సత్యనారాయణ, తమరాన వరలక్ష్మీ రామకృష్ణ, హాజరయ్యారు మాజీ సర్పంచ్ కుర్రా వెంకట రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తూరు బుజ్జి,దాసరి ఈశ్వరరావు ఉప్పాడ త్రిమూర్తులు ,ముంజులూరి ప్రసాద్,పెదకాపు సత్యనారాయణ,కొత్తూరు వీర బాస్కరావు,కుర్రా బుల్లి వెంకయ్య, కొత్తూరు దొరబాబు,గెట్టం సత్యనారాయణ,చోడిశెట్టి వెంకటరమణ, కొత్తూరు ఆదినారాయణ,కుర్రా శివకృష్ణ, కుర్రా కృష్ణ,చోడిశెట్టి ధర్మయ్య, కొత్తూరు శివ,గంగిశెట్టి వాసు, కొత్తూరు గణేష్,బి.వీరబాబు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గోకవరం డిపోలో ఆర్టీసీ ఉద్యోగులు నిరసన

గోకవరం (మనసులో మాట), మే 20 : నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం గోకవరం డిపో వద్ద ఉద్యోగులు ప్రింటెడ్ బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిపో కమిటీ నాయకులు, ఉద్యోగులు పాల్గొని కార్మికుల సమస్యల పరిష్కారం, పెండింగ్ డి.ఏలు, పీఆర్సీ అమలు, ఇతర హక్కుల సాధన కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల నిర్వహించిన నిరసన కార్యక్రమం శాంతియుతంగా కొనసాగింది. రాష్ట్ర పబ్లిసిటీ సెక్రెటరీ శ్రీనివాసరావు, డిపో కార్యదర్శి నారాయణ, గ్యారేజ్ అధ్యక్షుడు కె.వి.ఆర్.ఎం. రావు, రీజినల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రీజనల్ సభ్యుడు తమన్న దొర, సీనియర్ నాయకులు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ అభివృద్ధికి పాటుపడాలి

-పార్టీ క్లస్టర్ ఇంచార్జీల సమావేశంలో మాజీ ఎంపీ మార్గాని భరత్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం వైఎస్సార్ పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జీలు అందరూ తమకు అప్పజెప్పిన వార్డులలో పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. అలాగే కష్టపడే ప్రతి కార్యకర్తని గుర్తించి వాళ్ళ వివరాలు నమోదు చేస్తే, నేను సెంట్రల్ ఆఫీస్ వరకు తీసుకు వెళ్లతానని చెప్పారు. పార్టీ కష్ట కాలంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకీ అధికారం వచ్చాక తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మజ్జి అప్పారావు, కాటం రజనీకాంత్, పితా రామకృష్ణ, బిల్డర్ చిన్న, తిరగాటి దుర్గ, సీరపు గణేష్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్ అసోసియేషన్ మెడికల్ షాపులు బంద్ విజయవంతం

అనపర్తి (మనసులో మాట), మే 20: ఆన్లైన్ మెడిసన్ అమ్మకాలు, డ్రగ్స్ లైసెన్స్ నిబంధనలకు వ్యతిరేకంగా ఫార్మసిస్ట్ అసోసియేషన్ బంద్ కు పిలుపు ఇవ్వడంతో, జిల్లాలో ముఖ్య షాపుల తప్ప అన్ని మందుల షాపులు పూర్తిగా మూతపడ్డాయి. బుధవారం అనపర్తి లో ప్రధాన మందుల షాపులన్నీ మూతపడగా, అత్యవసర పరిస్థితి కోసం పాత ఊర్లోని అశోక్ మెడికల్ షాపు తెరిచి ఉంచడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫార్మసీలు, ప్రైవేట్ ఆసుపత్రులలో పందుల షాపులుమందులు షాపులుఉన్నాయి. ఏఐఓసిడి ముందుగానే అత్యవసర మందులు కొనుక్కోమని సూచించడంతో, ప్రజలకు ఒకరకంగా అంత ఇబ్బంది కలగలేదని చెప్పవచ్చు. అంబులెన్స్, ఐసీయూ రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బంద్ విజయవంతంగా జరిగింది.

కొత్తపేల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో భారీ అన్న సమారాధన

- అన్నదానముకు దిండి 250 కేజీలు బియ్యం

గోకవరం (మనసులో మాట), మే 20 : గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలోని వెలంపేటలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానంతో టిడిపి సీనియర్ నాయకులు దిండి వెంకటేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలాగే స్వామివారి అన్న సమారాధనకు 250 కేజీల బియ్యం ఆలయ కమిటీ సభ్యులకు దిండి వెంకటేశ్వరరావు అందించడం జరిగిందని కూటమి మహిళా టిడిపి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, స్వామి వారి భక్తులు పాల్గొన్నారు

నిర్వాసితులకు న్యాయం చేయాలని అఖిలపక్షం నాయకుల డిమాండ్

రంపచోడవరం మనసులో మాట మే 20 పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వలన నష్టపోతున్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ ప్రజా పంథ మాస్ లైన్ కాంగ్రెస్ వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోలవరం వలన ముంపుకు గురయ్య కుటుంబాలకు ప్రభుత్వం సరైన విధానంలో పరిహారం అందించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఇష్టానుసారంగా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కోలా పరిహారం అందిస్తూ నిర్వాసితులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు.

ప్రతి నిర్వాసితునికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని పేర్కొన్నారు. కట్ ఆఫ్ తేదీల్లో వెలేరుపాడు కుకునూరు మండలాలకు 2017గా నిర్ణయించి గోదావరి అవతల ఉన్న వి ఆర్ పురం చింతూరు ఎటపాక కూనవరం తదితర మండలాలకు 2022 వరకు నిర్ణయించి వందల మంది యువతీ యువకులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. నిర్వాసితులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రభుత్వం బాధ్యతగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

డిమాండ్స్

పోలవరం ప్రాజెక్టు వలన మండలం మొత్తం ముంపుకు గురవుతుంది. అందుకే మండలం మొత్తాన్ని యూనిట్ గా తీసుకుని పునరావాసం కల్పించడంతో పాటు ప్యాకేజీ అందించాలి.

మిగులు భూములను ప్రభుత్వం తీసుకొని నష్టపరిహారం రైతులకు అందించాలి.

స్థానిక అర్హతలు అన్ని ఉన్న ప్రాజెక్టు నష్టపరిహారానికి అనర్హులుగా వందల కుటుంబాలను పేర్కొన్నారు. ఆ అవకతవకలను సరిచేసి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలి.

గతంలో గిరిజనులకు భూమికి భూమి ఇచ్చిన అవి అనేకచోట్ల ఆ భూయజమానులతో గొడవలు జరుగుతున్నాయి. వాటిని సరి చేయాలి.

2017వ సంవత్సరంలో పెట్టిన కటాఫ్ తేదీతో సంబంధం లేకుండా కూనవరం లో పెట్టిన 10.10.2022 కట్ ఆఫ్ తేదీని వేలేరుపాడు కుక్కునూరు మండలాల్లో కూడా అమలు చేసి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ప్యాకేజీ ఇవ్వాలి.

పునరావాస ప్రాంతంలో ఇల్లు పంపకాల విషయంలో సరైన విధానం అవలంబించాలి. వేల కుటుంబాలను ఒకే చోట(చల్లవారిగూడెం) పునరావాసం కల్పిస్తున్నారు దానికి అనుగుణంగా ఉపాధి చూపించాలి.

పోలవరం వలన నష్టపోతున్న కుటుంబాలకు అందించే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, స్ట్రక్చర్ వేల్యూ, భువిలువలు, ఇతర ప్యాకేజీలు అన్నీ ఒకేసారి ఇచ్చి తరలించాలి.

2022 కటాఫ్ తేదీని కుకునూరు, వేలేరుపాడు మండలాలకు కూడా వర్తింప చేయాలి.

ఈ కార్యక్రమంలో సిపిఐ నుండి బాడిశ రాము సన్నెపల్లి సాయిబాబు కారం దారయ్య. ఎర్ర మధు జాన్ బాబు సిపిఎం నుండి మడివి దుర్గారావు ధర్మల రమేష్ కారం వెంకట్రావు కొత్త వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నుండి కొల్లూరి సత్యనారాయణ ఎస్.కె ఇబ్రహీం వలగాని సమ్మయ్య మడకం సుబ్బారావు వేలుపూరి వెంకటస్వామి సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మాసులైన్ నాయకులు గడ్డాల ముత్యాలరావు కరటం ముత్యాలరావు ఉకే బుచ్చయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుంగ శ్రీనివాసరావు కరటం మల్లేష్ ధర్మల మహేష్ ధర్మల కుమారి ఉకే ఐశ్వర్య మాడి కవిత కరటం సుధారాణి, పలు గ్రామాలకు చెందిన నిర్వాసితులు పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు ఎనలేనివి

- ఆంధ్ర కేసరికి భారత్ వికాస్ పరిషత్ నివాళి



రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు సమాజానికి అందించిన సేవలు మరువలేనివని... ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక ఆల్కాట్ తోట ఐఎల్టీడీ జంక్షన్ వద్ద బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) టంగుటూరి ప్రకాశం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు బీవీపీ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీవీపీ విశాఖ ప్రాంత్ జనరల్ సెక్రటరీ వీవీఎస్ నారాయణ మాట్లాడుతూ..టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్య సాహసాలను, త్యాగ నిరంతిని, పోరాట పటిమను రాజమండ్రితో అతనికి గల అనుబంధాన్ని తెలిపారు. బీవీపీ శాఖ అధ్యక్షుడు ఎస్ గణేష్ , కోశాధికారి కే శ్రీనివాసరావు లు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు టంగుటూరి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన దేశభక్తిని, ప్రజా సేవను ఆకళింపు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీవీపీ టంగుటూరి ప్రకాశం శాఖ వ్యవస్థాపకుల్లో ఒకరైన కోట బాలబాబు, పీ సుబ్రహ్మణ్యం, కేవీ శంకర్రావు, జేవీ మూర్తి, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

కోటనందూరు మండలంలో మెడికల్ షాపులు బంద్ విజయవంతం

కోటనందూరు (మనసులో మాట) మే 20.. కోటనందూరు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న మందుల షాపులు ఈరోజు బంద్ పాటించారు. తాహసిల్దార్ పీవీవీ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోటనందూరు మండల డ్రగ్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొమ్మిడి నాగేశ్వరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణాలు బంద్ లో భాగంగా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్టు అండ్ డ్రిగ్గిస్ట్, ఆంధ్ర ప్రదేశ్ కెమిస్టు అండ్ డ్రిగ్గిస్ట్ అసోసియేషన్, కాకినాడ జిల్లా డ్రగ్ ట్రేడర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు కోటనందూరు మండల డ్రగ్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించి విజయవంతం చేశామని, మేము బి ఫార్మసీ డి ఫార్మసీ చదువుకొని ఉద్యోగాలు లేక మందుల దుకాణాలు నడుపుకుంటున్నామని, కొన్ని కార్పొరేట్ సంస్థలకు అధిక మొత్తంలో డిస్కౌంట్లు ఇవ్వడం వలన మాకు వ్యాపారాలు ఉండటం లేదని దీనివలన మేము మా కుటుంబాలు చాలా దీనమైన బతుకులు బతుకుతున్నామని తెలియజేస్తూ, ఆన్లైన్ మందుల విక్రయాలు నిలిపివేయాలని, నకిలీ మందుల అమ్మకాన్ని నివారించి జిఎస్ఆర్ 220/ 2020 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఎం విజయకుమార్, ట్రెజరర్ ఎస్ కే బషీర్ అహ్మద్, అడ్డాల నాని బాబు, ఇస్మాయిల్, వీరబాబు కోటనందూరు మండల షాపు వారు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

రైతులకు ఇబ్బంది లేకుండా వివాదరహిత రీ సర్వే పూర్తి చేయాలి

- 2027 మార్చి నాటికి రాష్ట్రంలోని 16,816 గ్రామాల్లో రీ సర్వే పూర్తి లక్ష్యం

- అయిదవ విడత రీ సర్వేపై కొవ్వూరు డివిజన్ అధికారులతో కమిషనర్ రోణంకి కూర్మానంద్ సమీక్ష

రాజమహేంద్రవరం బ్యూరో (మనసులో మాట), మే 20: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వివాదాలకు తావులేకుండా నిర్వహించాలని కమిషనర్ రోణంకి కూర్మానంద్ అధికారులను ఆదేశించారు.

అయిదవ విడత రీ సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం కొవ్వూరు డివిజన్ పరిధిలో పర్యటించిన ఆయన, కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోణంకి కూర్మానంద్ మాట్లాడుతూ రైతుల భూమి పత్రాలు, అనుభవ హక్కులు, ఇతర భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి "డిస్ప్యూట్ ఫ్రీ గ్రామాలు"గా రీ సర్వే పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారని తెలిపారు. అదే లక్ష్యంతో ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని మొత్తం 16,816 గ్రామాల్లో 2027 మార్చి 31 నాటికి ఎటువంటి వివాదాలు లేకుండా రీ సర్వే పూర్తి చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుందని తెలిపారు. ఇప్పటికే నాలుగో విడతలో 1,625 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేసి తదుపరి ప్రక్రియలను అధికారుల లాగిన్‌లో ఉంచినట్లు తెలిపారు. అయిదవ విడతలో 1,343 గ్రామాల్లో రీ సర్వే ప్రారంభించామని వెల్లడించారు. అదే విధంగా రాష్ట్రంలోని 2,449 నాన్-సిగ్నల్ గ్రామాల్లో వెయ్యి గ్రామాల్లో ప్రస్తుతం రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. కచ్చితమైన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం రైతుల రికార్డులు, ఈ-కేవైసీ, భూ వివరాలు అన్నింటినీ ఆన్‌లైన్ ద్వారా వీఆర్వో లాగిన్ వ్యవస్థలో నమోదు చేస్తూ రైతులను, సిబ్బందిని భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. ప్రతి నెల 7, 8, 9 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఒక గ్రామంలో పర్యటించి రీ సర్వే పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. గతంలో నిర్వహించిన రీ సర్వేలో ఉన్న లోపాలను సరిచేసుకుంటూ 2025 జనవరి నుంచి "రీ సర్వే 2.0"గా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. మొదటి దశ పూర్తి చేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామన్నారు. రీ సర్వేలో సుమారు 90 శాతం మంది రైతులకు ఎటువంటి సమస్యలు లేవని, మిగిలిన 10 శాతం మంది రైతులకు ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత రీ సర్వే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8.5 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయని, వాటిని సమర్థవంతంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ సీహెచ్వీ కుమార్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, కొవ్వూరు ఆర్డీవో కే ఆనందరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే బీ లక్ష్మీనారాయణ, ఐఓఎస్ సర్వే టీ వెంకటేశ్వరరావు, డీఐఓఎస్, మండల సర్వేయర్లు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్లు, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో ఎమ్మెల్సీ సోము వీర్రాజు భేటీ

- పోలవరం పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై చర్చ - ఎకో టూరిజం, మెడికల్ టూరిజానికి విశేష అవకాశాలు

కోస్తాంధ్ర బ్యూరో చీఫ్ రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను ఎమ్మెల్సీ సోము వీర్రాజు బుధవారం వెలగపూడి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలసి రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి చేయదగిన టూరిజం ప్రాజెక్టులపై మంత్రితో వివరంగా చర్చించినట్లు తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతం సహజ సిద్ధమైన అందాలతో నిండిన ప్రదేశం కావడంతో అక్కడ ఎకో టూరిజం, మెడికల్ టూరిజం వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి విశేష అవకాశాలు ఉన్నాయని సోము వీర్రాజు తెలిపారు. సహజ సిద్ధమైన అభయారణ్యాలు, ప్రశాంత వాతావరణం మెడికల్ టూరిజం అభివృద్ధికి ఎంతో అనుకూలంగా ఉంటాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మెడికల్ టూరిజం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేయాలని అభిప్రాయపడ్డారు. అలాగే పోలవరం ప్రాజెక్టును ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికను మంత్రి కందుల దుర్గేష్‌కు అందజేసి, వాటిని వేగవంతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలిపారు.

ధూమపాన ప్రియులకు బిగ్ షాక్; సామర్లకోటలో ధరల దోపిడీ

సామర్లకోట (మనసులో మాట) మే 20; సామర్లకోట పట్టణంలో ధూమపాన ప్రియులకు బిగ్ షాక్ తగిలింది. డీలర్లు, సబ్ డీలర్లు నుండి పాన్ షాప్ ల వరకు సిగరెట్ ప్యాకెట్లపై అధిక ధరలు విధిస్తూ దారుణ దోపిడీకి పాల్పడుతున్నారు. కింగ్ సైజు సిగరెట్ పెట్టే 200 నుండి 220 రూపాయల వరకు ఉండగా, గత రెండు రోజులుగా 300 నుండి 350 రూపాయలకు అమ్మకాలు సాగిస్తున్నట్లు స్థోకర్లు బాధపడుతున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా దారుణ దోపిడీకి పాన్ షాప్ నిర్వాహకులు పాల్పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ధూమపానం అత్యంత ప్రమాదకరమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితిలో సిగరెట్ ప్యాకెట్లు కొనుగోలు చేస్తుండగా, ధరల దోపిడి దారుణంగా కొనసాగుతున్నట్లు పలువురు వాపోతున్నారు. గుట్టు చప్పుడు కాకుండా ప్రతి పాన్ షాప్ వద్ద సిగరెట్ ప్యాకెట్లు, నిషేధిత గుట్కా, కైనీ ప్యాకెట్ల అమ్మకాలు కూడా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిగరెట్ ప్యాకెట్ల ధరలు దోపిడీపై విజిలెన్స్ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బొమ్మూరు గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

- నివాళులర్పించిన టీడీపీ నేత మత్సేటి

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 20: రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు గ్రామ పంచాయతీలో స్వీపర్ గా పనిచేస్తున్న పోతుల వెంకన్న బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. బొమ్మూరు మాజీ సర్పంచ్, రూరల్ టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు మత్సేటి శివ సత్య ప్రసాద్ సంతాపం తెలిపారు. పంచాయతీ కార్మికుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల కింద పంచాయతీ అందజేసిన రూ.15 వేలను మృతుని కుటుంబ సభ్యులకు మత్సేటి అందజేశారు. మత్సేటి వెంట రాయుడు సునీల్, కోట్ల దుర్గ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

కోరమండల్ కు ఉత్తమ మేనేజ్‌మెంట్ అవార్డు

కాకినాడ (మనసులో మాట) మే 20.. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ మేనేజ్‌మెంట్ అవార్డును లేబరు మినిస్టర్ వాసంశెట్టి సుభాష్, లేబరు కమిషనర్ గంధం చంద్రుడు, సెక్రటరీ టు గవర్నమెంట్ ఎంవి. శేషగిరిబాబు చేతుల మీదుగా కోరమాండల్ సీనియర్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కె. జగన్నాధన్ బుధవారం అందుకున్నారు. విజయవాడ శ్రీ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం చేశారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థకు కార్మిక సంక్షేమానికి , ఉత్తమ ప్రమాణాలను పాటించినందుకు, సామాజిక సేవా కార్యక్రమాల అమలుకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. అదేవిధంగా సంస్థకు చెందిన ఎల్. నాగరాజు కి కూడా శ్రమశక్తి అవార్డును పొందారు